# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త


ఆదివారం 7 డిసెంబర్ 2025 16 పేజీలు




2లో

వన్యప్రాణుల అక్రమ వేట కేసులో

## ప్రధాన నిందితుల అరెస్ట్



## నిస్వార్థ నాయకుడు

# గుమ్మడి

2లో



- ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్ బ్యానర్ పై బయోపిక్...
- పెద్దమ్మ తల్లి దీవెనలు ఉంటే అంత విజయమే...
- పూజా కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- వ్యవస్థలో మార్పు రావాలంటే ఇలాంటి సినిమాలు కావాలి.. పాల్గొన్న హీరో శివ రాజ్ కుమార్, ఎమ్మెల్సి కవిత, ఎమ్మెల్యే కూనంనేని, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి
- ఈ బయోపిక్ తీయడం ఎంతో సంతృప్తినిస్తుంది: నల్లా

నిస్వార్థ సేవకు నిలువెత్తు నిర్దర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి... తన స్వలాభం కాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నడుం బిగించి.. ఎలాంటి సుఖ వైభోగాలకు లొంగకుండా సాధారణ జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య... జీవిత చరిత్రను అందరికీ తెలిసేలా చిత్రాన్ని రూపొందించడం సాహసోపేతమైన నిర్ణయం. ఈ మహోన్నతమైన ఘట్టాన్ని ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభించడం పాల్వంచకే కొత్త వైభవాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదగా తొలి షూటింగ్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

కొత్తగూడెం, ప్రభాతవార్త:

మందు.. విందు..

# షరా

2లో

గెలుపు లక్ష్యంగా ఆశావహుల ఆఫర్..
మద్యం, డబ్బు పంచే ఏర్పాట్లలో అభ్యర్థులు



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

గామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి గ్రామానికి ప్రథమ పౌరుడు ఉండాలనే ఉద్దేశంతో రాజ్యాంగం 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించింది. తమ ఓటు ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించే వారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటు హక్కును కల్పించింది. కానీ నేడు సర్పంచ్ పదవికి బేరాలు వడుస్తున్నాయి. వేలం పాటలు నడుస్తున్నాయి. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓటర్లను ఆకర్షిం చడానికి పలు రకాల దావత్లను, ఆఫర్లను ఎరవేసి ఓట్లు దండుకుంటున్నారు.

## పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

2లో



2లో

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు : కలెక్టర్ అనుదీప్

# నిస్వార్థ నాయకుడు గుమ్మడి...

ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్ బ్యానర్ పై బయోపిక్...

పెద్దమ్మ తల్లి దీవెనలు ఉంటే అంత విజయమే...

పూజా కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వ్యవస్థలో మార్పు రావాలంటే ఇలాంటి సినిమాలు కావాలి..

పాల్గొన్న హీరో శివ రాజ్ కుమార్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే కూనంనేని, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి ఈ బయోపిక్ తీయడం ఎంతో సంతృప్తినిస్తుంది: నల్లా

**కొత్తగూడెం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి... తన స్వలాభం కాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నడుంబిగించి.. ఎలాంటి సుఖ వైభోగాలకు లొంగకుండా సాధారణ జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య... జీవిత చరిత్రను అందరికీ తెలిసేలా చిత్రాన్ని రూపొందించడం సాహసోపేతమైన నిర్ణయం. ఈ మహోన్నతమైన ఘట్టాన్ని ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభించడం పాల్వంచకే కొత్త వైభవాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదగా తొలి షూటింగ్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భద్రాద్రి త్రగూడెం జిల్లా పాల్వంచ మండలం పెద్దమ్మగుడిలో ముందుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం హెచ్‌కన్వెన్షన్హాల్లో తొలిషూటింగ్ను రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమా ఫోటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సినీ నిర్మాణ నల్లా సురేష్ రెడ్డి సతీమణి నల్లా పవల్లిక, నందిని మల్లు, కన్నడ సూపర్ స్టార్ హీరో శివరాజ్కుమార్, సతీమణి గీత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యలు పాల్గొని ప్రారంభించారు. తొలి సన్నివేశాన్ని కన్నడ సూపర్ స్టార్ శివరాజ్కుమార్ సతీమణి గీత, సినీ నిర్మాత సురేష్ రెడ్డి సతీమణి ప్రవల్లికలు క్లాప్ కొట్టగా, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కెమెరా స్విచ్ అన్ చేశారు. చిత్ర కథానాయకుడు కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ మరియు గుమ్మడి నరసయ్యలు చేతుల మీదగా అంబేద్కర్ కు పూలమాల వేశారు. అనంతరం పట్టణ ప్రజల మధ్యలో భారీ ర్యాలీతో పెద్దమ్మ తల్లి గుడి చేరారు. నల్ల సురేష్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. **ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...** ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సాధారణ జీవితం గడుపుతున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవితం ఆధారంగా సినిమా ప్రారంభం అభినందనీయమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలో ఘనంగా జరిగిన ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. గుమ్మడి నర్సయ్య ఖిల్లీప్రజల మనిషి", "పేదవారి దేవుడు"గా అభివర్ణించారు. ఎమ్మెల్యే జీతం, ఆస్తులను దానం చేయడం, సైకిల్ను వాహనంగా ఉపయోగించడం వంటి నర్సయ్య నిరాడంబరతను కోమటిరెడ్డి ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి వరకు నర్సయ్య జీవిత చరిత్రను చూడాలని మంత్రి కోరారు. ఈ సినిమా ద్వారా ప్రజా ప్రతినిధులలో మార్పు వచ్చి, అవినీతి తగ్గుతుందని మంత్రి



ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమాకు సబ్సిడీ ఇప్పించేందుకు ముఖ్యమంత్రిగారితో మాట్లడతానని మంత్రి హామీ ఇచ్చారు. **అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ...** అవినీతి రహిత, మానవత విలువలను కాపాడుతూ ప్రజలకు ఎలా సేవలు చేయాలో ఎప్పుడు మాట్లాడినా సరే... మనం గుమ్మడి నర్సయ్యా నే ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సినిమాలో గుమ్మడి నరసయ్య పాత్రకు హీరో శివరాజ్ కుమార్ ప్రాణం పోశారని అన్నారు. జరిగిన తెలంగాణ ఉద్యమంతో ఖమ్మం ప్రాంతం మారుమోగి పోయిందని ఇప్పుడు ఈ సినిమాతో మరోకసారి ఖమ్మం ప్రాంతం సంచలనం సృష్టించిన ఉందని అన్నారు. ఎవరికైనా ఖమ్మం అని చెప్తే కచ్చితంగా ఈ సినిమా గుర్తొస్తుందని అన్నారు. **ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..** అందరికీ ఆదర్శప్రాయుడైన గుమ్మడి నరసయ్య జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపిస్తూ తెరక్కించేందుకు చేస్తున్న మీ ప్రయత్నం సఫలం కావాలని కోరుకున్నారు. ఐదు సార్లు పదవిలో ఉన్నా గాని సాధారణ జీవితం గడుపుతూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని అన్నారు. **చిత్రం హీరో శివ రాజ్ కుమార్ మాట్లాడుతూ...** తనకు ఒక మంచి సినిమా ఇచ్చారని తాను స్వయంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఇంటిని సందర్శించాలని వారి ఇల్లు ఎంతో ఆహ్లాదకరంగా అనిపించింది అని అన్నారు. ప్రతి ఒక్కరూ నిష్కల్మషమైన మనసుతో తమకు స్వాగతం పలికారని ఈ బయోపిక్ లో తాను ప్రధాన పాత్ర పోషించడం ఎంతో సంతృప్తినిచ్చిందని చెప్పారు. **అనంతరం చిత్రం నిర్మాత నల్ల సురేష్ రెడ్డి మాట్లాడుతూ...** గొప్ప వ్యక్తిత్వం కలిగిన గుమ్మడి నరసయ్య జీవిత చరిత్రను తెరకెక్కించే అవకాశం తమకు లభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చాలావరకు పాల్వంచ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని రాజకీయాలు మారాలన్న ఏది జరగాలన్న ఇక్కడి నుంచి ప్రారంభమైందని అన్నారు. పాల్వంచ ప్రాంతం అంటే ఇప్పుడు దేశవ్యాప్తంగా తెలుసుకునేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. షూటింగ్ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సినీ షూటింగ్ షెడ్యూలు త్వరలో ప్రకటిస్తామని పాల్వంచ కిన్నెరసాని, ములుగు పలు ప్రాంతాల్లో ప్రారంభం కానున్నదన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, సిపిఐ జిల్లా అధ్యక్షులు సాబీర్ పాషా ఎన్ఎస్ఆర్ ఆర్గనైజర్స్ మరియు పాల్గొన్నారు వెంకట్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సందుబట్ల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యుగేందర్ రెడ్డి, జిల్లా బంజారా సంఘము జిల్లా అధ్యక్షుడు, టిజీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, పట్టణ ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట

**ఖమ్మం, డిసెంబర్ 06, ప్రభాత వార్త:** ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశ పోలింగ్ తో పాటు, రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు. మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని కలెక్టర్ తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం : పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ హెడ్ కోటర్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి హోంగార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ చూపిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు అందజేశారు. సాధారణ విధులు మొదలు వరదలు వంటి క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఎస్బి ఏసీపీ మహేష్, సిఐ రాజిరెడ్డి, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ సురేష్, కామరాజు, సాంబశివారావు, నాగుల్ మీరా, హోంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ పాల్గొన్నారు.

# వన్యప్రాణుల అక్రమ వేట కేసులో ప్రధాన నిందితుల అరెస్ట్

జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్

**ఖమ్మం డిసెంబర్ 6, ప్రభాత వార్త:** ఇటీవల సత్తుపల్లి అర్బన్ పార్క్ పరిధిలో జరిగిన వన్యప్రాణుల అక్రమ వేట కేసు నేపథ్యంలో ప్రధాన నిందితులను అరెస్ట్ చేసినట్లు ఖమ్మం జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపారు. ఖమ్మం జిల్లా అటవీ కాంప్లెక్స్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ వివరాలు అరెస్టులు సుదీర్ఘ గాలింపు చర్యలు, నిరంతర నిఘా, ప్రత్యేక బృందాల సమన్వయంతో ఈ కేసులో ప్రధాన నింది తులైన మెచ్చ రాము, కుంజా భారత్‌లను అటవీశాఖ,జిల్లా టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా అరెస్ట్ చేయటం జరిగిందని తెలిపారు. అరెస్టు అనంతరం నిందితులను సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం వారు ఈనెల16 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. 1959లోని సంబంధిత నిబంధనల కింద కఠిన కేసులు నమోదు చేయబడ్డాయని డి ఎఫ్ ఓ తెలిపారు. అడవి జంతువుల వేట, వన్యప్రాణుల హాని, అక్రమ ఆయుధ వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. సున్నిత ప్రాంతాల్లో లక్ష్యిత ప్రత్యేక దాడులు నిర్వహించడం వంటి చర్యలను మరింత దృఢంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

# ఎన్నికల దావత్ షురూ !

గెలుపు లక్ష్యంగా ఆశావహుల ఆఫర్..

మద్యం, డబ్బు పంచే ఏర్పాట్లలో అభ్యర్థులు

**ఖమ్మం, డిసెంబర్ 06, ప్రభాత వార్త:** గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి గ్రామానికి ప్రథమ పౌరుడు ఉండాలనే ఉద్దేశంతో రాజ్యాంగం 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించింది. తమ ఓటు ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించే వారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటు హక్కును కల్పించింది. కానీ నేడు సర్పంచ్ పదవికి బేరాలు వడుస్తున్నాయి. వేలం పాటలు నడుస్తున్నాయి. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓటర్లను ఆకర్షించడానికి పలు రకాల దావత్లను, ఆఫర్లను ఎరవేసి ఓట్లు దండుకుంటున్నారు.

## ఎన్నికలు అంటేనే సుక్క. ముక్క..

ఎన్నికలు అంటే సుక్క ముక్క అనే ట్రెండ్ కొనసాగుతుంది. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో కుల పెద్దలు నలుగురిని ప్రభావితం చేసే కార్యకర్తల ను మద్యంతో దావతులు చేశారు. మాంసం, డబ్బు, మద్యల పంచడానికి గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ఎన్నికల్లో విజయం సాధించాలని తాపత్రయంతో 10, 20 మందికి ఒక్కొక్క టీం తయారుచేసి దావతులు ఇస్తున్నారు. మద్యం, మాంసం ఆశచూపి ఓటర్లను ఆకర్షింప చేసుకుంటున్నారు..

## కుల సంఘాలకు ఆఫర్లు...

ఆశావహులు తమ గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఆయా రాజకీయ.పార్టీల్లోనూ ఆశావాహులు కుల సంఘాల ఆధారంగా చేసుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. కులంలో ఉన్న ఓట్ల ఆధారంగా మాంసం, డబ్బు, మద్యం పంచే ఏర్పాట్లను చేస్తున్నారు. ఎన్నికల్లో సర్పంచ్ నన్ను గెలిపిస్తే. సంఘానికి అది చేస్తా ఇది చేస్తానని రకరకాల ఆఫర్లు ఇస్తున్నారు.

## ఆరు రోజులు దావత్లు..

పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడానికి 5 రోజులు గడువుంది. ఈ 5 రోజులు ఓటర్లను మభ్యపెట్టి దావతులు ఇస్తే మనమే గెలుస్తామని గల్లీకొకరిని ఇన్చార్జిలను నియమించుకున్నారు. తమ్మి నువ్వు ఈ గల్లీ చూసుకో, తమ్మి నువ్వు ఈ గల్లీ చూసుకో అని గల్లీకి ఒకరిని నియమించుకున్నారు గ్రామము లో ఎన్నికల ఫుల్ జోష్ కనిపిస్తుంది 5రోజు దాటితే కానీ ఎవరి ఎత్తుగడ పనిచేస్తుందో వేచి చూడాల్సిందే

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ..

మానకొండూర్,ప్రభాతవార్త :

హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మానకొండూరు మండల కేంద్రంలోని ఎం జె పి బాలికలు లో పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న 94 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి. లావణ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్ష ఫలితాలలో మంచి ఫలితాలు తీసుకురావాలని, తల్లిదండ్రులకు విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మాతృమూర్తి పేరున మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థులకు సేవా కార్యక్రమం పట్ల అభినందించారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే 10,000 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు..

# ఖర్చు ఎంతైనా సరే..ఎన్నికలలో గెలవాల్సిందే..

**ఏన్కూరు,డిసెంబర్ 06, ప్రభాత వార్త**

:పల్లెల్లో గ్రామపంచాయతీ పోరు హీటెక్కుతుంది.గెలుపు కోసం అభ్యర్థుల హా మీల వర్షం కురిపిస్తున్నారు.డబ్బులు ఎంతైనా ఖర్చు పెట్టడానికి వెనకాడటం లేదు.రాజకీయ జీవితంలో సర్పంచ్ పదవి మొదటి అడుగు కావడంతో..ఈ అవకాశాన్ని వదులుకోవద్దని భావిస్తున్నారు. పోటీలో గెలుపు తప్ప..ఓటమి ఉండకూడదని హామీలతో ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆశావాహు లు చాలా రోజులు ముందు నుంచే ఓటర్లను..మద్దతుదారులకు దారులను ప్రసన్నం చేసుకోవడానికి కొంత మేరకు ఖర్చు పెట్టారు. గెలుపు కోసం చావో రే వో తేల్చు కోవడానికి సిద్ధపడుతున్నారు.ఓటర్లను తమ వైపునకు తిప్పుకు నేందుకు ఎంత ఖర్చయినా పెట్టేందుకు సైతం పూనుకున్నారు.అయితే అంగ బలం..ఆర్థిక బలం ఉన్న వారు ఖర్చు విషయంలో వెనుకాడక పోవచ్చు కానీ పేద..మధ్యతరగతి అభ్యర్థుల పరిస్థితే ఇబ్బందికరంగా మారనుంది.బయట నుండి డబ్బులు తెచ్చి ఖర్చు చేసే స్థితిలో.. లేని వీరికి డబ్బులు జమ చేసుకో వడం..పెద్ద ఎత్తున ప్రచారానికి ఖర్చు పెట్టడం సాధ్యం కాక.. ఏంచేయాలో పా లు పోనీ స్థితిలో కొట్టు మిట్టా డుతున్నారు. చేతులెత్తేస్తున్న నేతలు..గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరగడం లేదు.కనుక అభ్యర్థులు ఏ పార్టీ నుంచి ప్రత్యక్షంగా నిధులు అడగలేరు.అధికార ప్రతిపక్ష పార్టీల ప్రో త్సహంతో..బరిలో నిలిచే అభ్యర్థులకు సంఖ్య అపరిమితంగా ఉండటంతో పార్టీల ముఖ్య నేతలు..ప్రచారం ఖర్చు సమకూర్చటానికి ఉదారంగా ముం దుకు రావడానికి సాహసించడం లేదు.నియోజకవర్గాలలో పార్టీ పునాదులు.. బలపడడానికి..గ్రామస్థాయిలో బలాన్ని..బలగాన్ని పెంచుకోవడానికి పంచా యతీ ఎన్నికలు ఎమ్మెల్యేలకు ఒక అవకాశం అయినప్పటికీ



అభ్యర్థుల ప్రచా రం..ఖర్చును భరించడం కష్టమని..భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో తమ పరి స్థితి ఏమిటి? అని అభ్యర్థులు మదన పడుతున్నారు.భారీగా పెరగనున్న ఖర్చు.. గ్రామపంచాయతీ ఎన్నికలు అంటేనే పోటీ ఎక్కువగా ఉంటుంది.స్థానికంగా ఉండే నాయకులు రిజర్వేషన్ల ఆధారంగా బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.అయితే ఎన్నికల ఖర్చు వారిలో భయాన్ని రేకెత్తిస్తుంది.గత అ సెంబ్లీ ఎన్నికల కంటే..ఈసారి రెండింతలు ఖర్చు చేయాల్సి వస్తుందని తర్జ న.. బర్జన పడుతున్నారు.ప్రచారం కోసం కార్యకర్తలు వెంట తిరగడం..వారికి టీ..అల్పాహారం..మధ్యాహ్నం భోజనం తోపాటు మద్యం కోసం అధికంగా ఖ ర్చు కానున్నది.పోలింగ్ రోజు ముందు ఖర్చు మరింత రెట్టింపు అవుతుందని నాయకులతోనే బాహాబాటంగానే చెబుతున్నారు.నిబంధనలు ఉన్నా..స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రచార వ్యయాన్ని కట్టడి చేయాలనే ఉద్దేశంతో ఎ న్నికల కమిషన్ మార్గదర్శకాలను జారీ చేసినప్పటికీ అవి ఆచరణలో ఎక్కడ కూడా అమలు అయ్యేలా కనిపించడం లేదు.ఎన్నికల బరిలోని అభ్యర్థులు తప్పకుండా ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాల్సి ఉన్నా ప్రచారం జో రు..హోరాహోరు పోరులో అవి గాలికి కొట్టుకుపోయేట్లు ఉన్నాయి.ఐదు వేల లోపు జనాభాకలిగిన గ్రామపంచాయతీలలో పోటీచేసే వార్డు సభ్యుడు..రూ 30000 వేలు..సర్పంచ్ అభ్యర్థులు రూ.1.50 లక్షల వరకు ఖర్చు చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.ఐదువేలకు పైగా జనాభా ఉన్న కలిగిన గ్రా మపంచాయతీలలో పోటీ చేసే వార్డు సభ్యుడు..రూ.50 వేలు..సర్పంచ్ అ భ్యర్థులు రూ.2.50 లక్షలు పరిమితి విధించింది.కానీ క్షేత్రస్థాయిలో ప్రచారా నికి వచ్చేటప్పటికి ఈ పరిమితులు దాటి ఖర్చు అపరిమితంగా పెరగనున్న ది.ఇంత ఖర్చు చేసినా విజయం వర్తిస్తుందా? అని మరికొందరు ఆశావాహు లు ఆందోళన చెందుతున్నారు. మూడు విడతలో..మరింత ఖర్చు..మూడో విడత ఎన్నికలు జరిగే పంచాయతీలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచా రం ఖర్చు విషయంలో మరింత ఆందోళన చెందుతున్నారు.మొదటి..రెండవ విడత కన్నా చివరన మూడో విడతన జరిగే ఎన్నికలలో ఖర్చు భారీగా పెరగ నుందని వాపోతున్నారు.మొదటి విడత ఈనెల 11..రెండో విడత 14..మూ డో విడత 17..పోలింగ్ నిర్వహిస్తున్నారు.అయితే రెండు మూడో విడత ఎన్ని కలు జరిగే గ్రామాల ఆశావహులకు చికొచ్చి పడింది.అసలే ప్రచారం..విందు లు..మందు..డబ్బు పంపకాలకు ఎక్కువ ఖర్చవుతుండగా మొదటి విడత క న్నా..రెండు..మూడో విడత పోలింగ్ జరగడానికి ఎక్కువ రోజులు పడుతు న్నందున తమపై ఎక్కువ భారం పడుతుందని ఆశావాహులు చెబుతున్నా రు.ఓటర్లు ప్రత్యర్థులకు మద్దతు తెలపకుండా ఇప్పటి నుంచే వారిని మచ్చిక చేసుకొని తమ వైపు ఉండేటట్లు చూసుకోవడానికి ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సి ఉంటుందని వాపోతున్నారు.

## నేరాలు-దారుణాలు

## లాల్య తండాల నాడు భర్త నేడు భార్య ఏకగ్రీవం గానే ఎన్నిక

**కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**





కామేపల్లి మండలం లాల్య తండా పం చాయతీలో నాడు భర్త సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా నేడు భార్య కూడా సర్పంచ్ గా ఏగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.అందుకు సంబంధిం చిన వివరములు ఇలా ఉన్నాయి.లాల్య తండా గిరిజన తండా.ఇక్కడ పూర్తిగా బంజార తెగకు చెందిన జనాభా 1050. ఓటర్లు 799 మంది ఉన్నారు.ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీగా ప్రకటించిం ది.2019లో సర్పంచ్ ఎన్నికల్లో మాళోత్ రాంచందర్ ను తండావాసులు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తండా పై మమకారంతో దీర్ఘకాలిక సమస్యలను సైతం స్థానికుల సహకారంతో పరిష్క రించారు.ప్రభుత్వ నిధులు సుమారు రూ.2 కోట్లు మంజూరు చేయించి తం డాలో ప్రతి గల్లీకి సీసీ రహదారులు ఏర్పా టు చేయించారు.శ్మశాన వాటికకు స్థలం లేక నిర్మాణం నిలిచిపోతే గ్రామ పెద్దల సహకా రంతో స్థలాన్ని సేకరించి శ్మశాన వాటిక నిర్మించారు.పంట చేలకు వెళ్లే మూడు రహదారులను మరమ్మతు చేయించారు.పంచాయతీ భవనం కూడా నిర్మాణం జరుగుతోంది.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి చేయూత అందిస్తున్నారు.ఈసారి సర్పంచి స్థానం ఎస్టీ మహిళకు కేటాయించడంతో గ్రామ ప్రజలంతా రాంచదర్ భార్య సౌజన్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పంచాయతీలో సర్పంచ్ పదవికి సౌజన్యతో పాటు అన్ని వార్డులకు సైతం ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో వారి ఎన్నిక ఏకగ్రీవమైంది.

## అంబేడ్కర్...ఆశయాల బాటలోనే పయనిద్దాం.



**కొణిజర్ల డిసెంబర్ 06 ప్రభాత వార్త :**

ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధన బాటలోనే పయనిద్దాం.. అనే నినాదంతో ప్రజలందరూ ముందుకు పయనించడమే నిజమైన ఘన నివాళి అని పలువురు నాయకులు, ప్రజలు సూచించారు. శనివారం నాడు భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ మహనీయుడి 69వ వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిధిలో కొణిజర్ల, పెద్దగోపతి, చిన్నమునగాల తదితర గ్రామాల్లో ప్రజలు, పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాల వద్దకు చేరి జై భీమ్ నినాదాలు పలికి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయాలు, యూత్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశ దిక్సూచికి, ప్రజల అభివృద్ధికి మూలం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే శిరసావమే,కావున ప్రతి ఒక్కరూ కుల, మత,జాతి,వర్గ,బేధ, తారతమ్యాలు విడనాడి,శాంతి,సమానత్వ బాటలో పయనిస్తూ రాజ్యాంగబద్ధంగా నడుచుకోవడమే అంబేడ్కర్కు మనం అర్పించే ఘననివాళి అని సూచించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# మండలంలో పోటీ చేసే వారంతా మేధావులే

**తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో 2025 గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు నామినేషన్ వేసిన వారు మేధావులు గానే గుర్తించాలి. మండలంలో 27 గ్రామపంచాయితీలుండగా బిల్లుపాడు పంచాయితీ ఏకగ్రీవం కాగా 26 గ్రామపంచాయితీలకు గాను 145 నామినేషన్లు రాగా, అందులో 31 మంది 2వ సెట్‌ను దాఖల్ చేశారు. అందులో ఏ ఒక్కటి కూడా శనివారం నిర్వహించిన స్క్రూట్నీలో తిరస్కరణకు గురికాలేదు. అలాగే వార్డు మెంబర్లకు సంబంధించి 587 మంది నామినేషన్లు దాఖలు చేయగా కేవలం రెండు నామినేషన్‌లే తిరస్కరణకు గురి కాగా ఒక్కరు మాత్రమే రెండో సెట్ దాఖలు చేశారు. దీన్ని బట్టి చూస్తే తల్లాడ మండలంలో అధికారులు కన్నా వివిధ పార్టీల నుండి సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్న నాయకులే తెలివిగా నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో కంటే ఈ నామినేషన్ల దరఖాస్తులు అనేక అంశాలు ఉన్నా సంబంధం లేనివి ఎక్కువగా ఉండగా కొందరు గందరగోళంలో పోటీ చేసిన ఓటర్ వరుస సంఖ్య, బలపరిచిన వారు, తప్పులు దొర్లితే స్క్రూట్నీలో ఎవరైనా అభ్యంతరం తెలిపితే వారిని రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను రద్దు చేసే అవకాశం ఉంటుంది. అయితే పోటీలో ఉన్న అభ్యర్థులు అలాంటి అవకాశం ఇవ్వకపోవడంతో రిటర్నింగ్ అధికారులు కూడా ఎంచెక్కా తన విధులు నిర్వర్తించారనే చెప్పవచ్చు. మండల స్థాయిలో ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డిలు సంబంధిత ఆర్వోలకు సలహాలిస్తూ కుల సర్టిఫికేట్ల విషయంలో కూడా నాయకులకు ఇబ్బంది కలగకుండా చేయడంలో రెవెన్యూ సిబ్బంది చేసిన కృషి ఫలించింది.

# మధు విద్యాలయంలో ఘనంగా చిల్డ్రన్స్ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**వైరా టౌన్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త)**

వైరా సానిక మధు విద్యాలయంలోని చిల్డ్రన్స్ మరియు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్మించడం జరిగినది. దీనిలో భాగంగా విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మధు విద్యాలయ చైర్మన్ మల్లంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ, విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన సమాజానికి సైన్స్ యొక్క ఉపయోగాలను మానవతపు విలువలను విద్యార్థులు ఉన్నత అభివృద్ధికి పాఠశాలలోని నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించడం జరిగినది. అంతరం పాఠశాల కరస్పాండెంట్ మల్లంపాటి రంజిత్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం



నూతన ఆవిష్కరణ పట్ల అవగాహన విద్యార్థులకు తెలియజేయడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ నీడ్స్ అకాడమీ రీజినల్ డైరెక్టర్ కిషోర్ వారణాసి మాట్లాడుతూ




విద్యార్థులు విద్యను చర్చించే పద్ధతుల ద్వారా నేర్చుకోవడం అలాగే పునః పరిశీలన నైపుణ్య అభివృద్ధి గురించి వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు తయారు చేసినటువంటి నమూనాలు ప్రదర్శనలు ఆకర్షణమై వచ్చిన పేరెంట్స్ ను ఆకట్టుకున్నాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోని ఉపాధ్యాయులు మల్లంపాటి ప్రసాదు, కోశాధికారి నర్మదా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు, ప్రధాన ఉపాధ్యాయులు డివిఆర్ చారి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ బాబు, సౌజన్య ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లగొమ్మూరును ఆదర్శ పంచాయితీగా తీర్చిదిద్దుతా

## ప్రజా బలంతోనే సర్పంచ్గా పోటీ

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి

*సారపాక, డిసెంబర్ 7 ,ప్రభాత వార్త:*

ఆదర్శ పంచాయితీగా తాళ్లగొమ్మూరును తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్లగొమ్మూరులో ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా బలంతోనే తాళ్లగొమ్మూరు గ్రామ



పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పంచాయితీలో డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సమస్య, విద్యుత్ సమస్యలు, ఇంటి పనుల సమస్యలు ఉన్నాయని, వాటిని గెలిపించిన వెంటనే పరిష్కారిస్తానని తెలిపారు. పంచాయితీలోని ఫంక్షన్ హాల్ రూపు రేఖలను మార్చి, ప్రజలకు మరింత చేరువ చేస్తానని అన్నారు. ఎన్నికలలో ప్రచారంలో భాగంగా ప్రజలకు మరింత చేరువ కావడం జరిగిందని, ఈ ప్రచారంలో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలు తనతో పాటు వార్డు సభ్యులను సైతం గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో భాగంగా బ్యాలెట్ నమూనాలోని క్రమ సంఖ్య 1 లోని ఉంగరం గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు కోరారు.

# బడికి గైర్హాజరు అవుతున్న విద్యార్థి ఇంటి ముందు వినూత్న నిరసన..

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

తరచూ బడికి గైర్హాజరవుతున్న ఒక విద్యార్థి ఇంటి ముందు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి వినూత్నంగా నిరసన తెలిపారు దుమ్ముగూడెం మండల పరిధిలోని సింగవరం గ్రామపంచాయతీలో నున్న నిమ్మలగూడెం జిపిఎస్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న నక్క



మనో వరుణ్ అనే విద్యార్థి ఈమధ్య కాలంలో పాఠశాలకు బయలుదేరి పాఠశాలకు రాకుండా గైరాజరు అవుతున్నాడు దీంతో విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు అయినా ఆ విద్యార్థి తీరు మారకపోవడంతో శనివారం పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆ విద్యార్థి ఇంటి ముందు కూర్చొని వినూత్నంగా నిరసన తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలను విద్యను విద్యార్థులు అందుపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అన్నారు విద్యతోనే భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.రవి రుక్మిణి పలువురు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ ఎస్టి సర్టిఫికెట్లు రద్దు చేయాలి

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లు జారీ అయ్యాయని వాటిని తక్షణమే అధికారులు రద్దు చేయాలని గిరిజన సంఘ నాయకులు సోంది మల్లు దొర కారంనరేష్ లు డిమాండ్ చేశారు శనివారం సీతారాంపురం గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ గా చలామణిలో ఉన్న వారికి ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వడం సరికా సరికాదని వెంటనే వాటిని రద్దు చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాండు రమేష్ పెనుబల్లి చందు కారం వినీత్ తదితరులు పాల్గొన్నారు



# దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే ప్రచారం...

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతున్న అభ్యర్థుల గెలుపు కోసం భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్



తెల్లం వెంకట్రావు శనివారం దుమ్ముగూడెం మండలంలో ప్రచారం నిర్వహించారు మండల పరిధిలోని సుబ్బారావుపేట లక్ష్మీ నగరం నడికుడి తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఓటర్లను అభ్యర్థించారు కాంగ్రెస్ మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ వార్డు అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తలసేమియా వ్యాధి పై విద్యార్థులకు అవగాహన

*దుమ్ముగూడెం .ప్రభాతవార్త*

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల సేమియా వ్యాధి గురించి విద్యార్థిని విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని



నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం కు చెందిన బ్లడ్ వారియర్స్ ఎన్జీవోస్ కోఆర్డినేటర్ రాజన్ సింగ్ రాజు విద్యార్థులకు తల సేమియా గురించి అవగాహన కల్పించారు అనంతరం ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థుల కౌన్సిలర్ కే పి డి వరదరాజు విద్యార్థులకు యోగ మెడిటేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు పలువురు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# టీటీడీ దైనందిని క్యాలెండర్ తాసిల్దార్ కు అందజేత

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ దుమ్ముగూడెం మండలానికి చెందిన



ధర్మాచార్య పిలక నాగేందర్ రెడ్డి టీటీడీకి చెందిన దైనందిని క్యాలెండర్లను దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడిఅశోక్ కుమార్ కు అందించారు దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదాన్ని అందించారు




# తాళ్ళగొమ్మూరులో ఉత్కంఠపోరు

## -ఒకవైపు సామాజిక సేవకురాలు .. మరోవైపు పట్టభద్రురాలు

## -ఇరువైపులా ప్రజల సానుభూతి

## -అధిష్టానం ఆశీస్సులతో తేలనున్న భవితవ్యం

## -వచ్చే ఫలితంపై ఆసక్తిగా ఎదురుచూపులు

*సారపాక,ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరులో జరిగే పంచాయతీ ఎన్నికలపై ఉత్కంఠ పోరు నెలకొంది. ఒక వైపు సామాజిక సేవకురాలుగా పేరు ఉన్న గుమ్మడి కృష్ణవేణి బీఆర్ఎస్ పార్టీ తరుపున సర్పంచ్గా బరిలో నిలవగా... పట్టభద్రురాలుగా పట్టాపొంది అయినా కూడా ఉపాధి హామీ కూలీగా పనిచేస్తూ ప్రజల సానుభూతి ఉన్న తేజావత్ అరుణ కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో నిలుచోగా మిత్రపక్షాలైన టీడీపీ, టీఎన్టీయూసీ, సీపీఐ, సీపీయంలు బలపరుస్తున్నాయి. ఈ తరుణంలో ప్రతి ఒక్కరికి తలలో






నాలుకగా ఉన్న ఇరువురు అభ్యర్దులు బరిలో నిలవడంతో గెలుపు ఎవరిని వరిస్తుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న గుమ్మడి కృష్ణవేణి సామాజిక సేవకురాలుగా గ్రామప్రజలకు నానుడి. వి ఫర్ యూ అనే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు చేశారు గుమ్మడి కృష్ణవేణి. కాగా తాళ్ళగొమ్మూరు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఈ సారి ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ నిలుచున్నారు. ఆపద అని తలుపు తడితే వెంటనే స్పందించే వ్యక్తిగా కృష్ణవేణికు మంచి పేరుంది. నిరుపేదలు చనిపోతే కొంత ఆర్థిక సహాయం, బియ్యం పంపిణీ చేయడం, అనారోగ్య బాధితులకు అండగా ఉండడం వంటివి చేసింది. అదేవిధంగా తాళ్ళగొమ్మూరు గ్రామపంచాయతీ పరిధిలో వీధి లైట్లు రాత్రి చీకటి సమయాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు చలించిన కృష్ణవేణి ... తానే స్వయంగా వీధి దీపాలను కొని పంచాయతీ కార్యదర్శికు అందజేసి వీధుల వెంబడి పెట్టించి పంచాయతీవాసుల మన్ననలు పొందారు. గణపతి నవరాత్రుల సమయంలో అనేక మండపాల వద్ద తానే స్వయంగా సుమారు 9 నుంచి 11 సార్లు అన్నదానాలు చేయించి ఔరా అనిపించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తేజావత్ అరుణ చిన్న నాటి నుంచి కష్టపడి పట్టభద్రురాలి పట్టా సాధించి చివరికు ఉపాధి హామీ కూలీగా పనిచేస్తుండడం పట్ల ప్రజలకు సానుభూతి ఉంది. పట్టభద్రురాలికి పట్టం కట్టాలని కొందరు నిర్ణయించుకోగా .. మరికొందరు సామాజిక సేవాభావం గల మహిళను గెలిపిస్తే మరింత సేవ చేస్తుంటారని తెలుపుతున్నారు. కాగా ఈ ఇరువురు అభ్యర్థులపై అధిష్టానం ఆశీస్సులు ఏ మేరకు ప్రసాదిస్తే గెలుపు ఎవరిని వరిస్తుందో స్పష్టత ఉంటుందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

# జాతిపిత అంబేద్కర్ అంటే రాజకీయ యుద్ధం

**బాదిత వర్గాలు రాజకీయ బానిస సంకెళ్లు తెంచుకోవడమే నిజమైన నివాళి**

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు స్రామ్రాట్ సంజీవన్**



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ నందు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నివాళి సభా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెంలోని బాధిత వర్గాల ప్రధాన స్రవంతి పాల్గొని దీపారాధన, పూలమాలలతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అండ్ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థి స్రామ్రాట్ సంజీవన్ మహారాజ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... అంబేద్కర్ అంటే రాజకీయ యుద్ధమని, బాధిత వర్గాల అభ్యున్నతికి మాత్రమే పరిమితం చేస్తూ అభ్యుదయ వాదిగా చూపిస్తున్న విధానాన్ని ఖండించారు. అంబేద్కర్ సామాజిక సాంస్కృతిక రాజకీయ పోరాట స్ఫూర్తి దినచర్యగా మలుచుకొని, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఉద్యమాన్ని విస్తృతి చేసుకోవాలన్నారు. విద్యను జాతీయం చేసి, ఉపాధి, సంపద, పాలన అవకాశాలు కల్పించి, జంతుప్రాయమైన జీవితాలకు ఆలోచనలు, అవకాశాలు, హక్కులు కల్పించిన 100 కోట్ల ప్రజల దేవుడని కీర్తించారు. ఓటు ఖడ్గంతో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తుల పాలకవర్గాల నిరంకుశ నియంతృతత్వాన్ని నిర్మూలించి, తండ్రి అంబేద్కర్ మరో రూపమైన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హక్కులు, రిజర్వేషన్లు ప్రత్యామ్నాయాల పేరుతో స్పష్టత, వాస్తవిక ఉద్యమ భూమిక లేకుండా నేల విడిచి సాము చేయడం వంటి బూటకపు పోరాటాలకు చరమగీతం పాడి, సాధు జంతువులను సింహాలకు అప్పగించే చెంచా గిరి వదిలి, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య రాజకీయ యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యమం సామాజిక న్యాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తుంటే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం పాలకవర్గాల నిరంకుశత్వానికి నిదర్శనం, ఈశ్వర చారి మరణం బాధాకరమని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ ఆత్మ హత్యను ఇన్వెస్టిగేషన్ చేసి ఆత్మహత్యకు ప్రోత్సహించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కును ఎవరు ఇచ్చారు, ఎందుకు ఇచ్చారు, ప్రతి ఓటరు కనీసం తెలుసుకోవాలి, ఓటు చైతన్యం పైన చర్చించాల్సిన పార్టీలు ప్రలోభ పెట్టి ఓట్లు దొంగతనం హేయమైన చర్య. సామాజిక పరివర్తన దిశగా రాజ్యాధికార లక్ష్యంతో, నిబద్ధత, స్వచ్ఛత తో, ఉద్యమించాలన్నారు. ఈశ్వరయ్య, చిరంజీవులు, డాక్టర్ విశారదన్ మహరాజ్ యొక్క స్పష్టమైన మార్గాన్ని అనుసరించినప్పుడు మాత్రమే ఈ రాష్ట్రంలో బాధిత వర్గాలకు జనాభా ప్రాతిపదికన అధికారం సంపద అందుతుందని తెలియజేసారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద జేఏసీ సంఘాల కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు తదితరులు అనూహ్యంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు, కొత్తగూడెం ప్రధాన స్రవంతి అందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞత తెలియచేశారు.


# అర్ధరాత్రి దాకా కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ

**23 సర్పంచ్ స్థానాలకు 124 నామినేషన్లు ..**

**188 వార్డులకు 452 నామినేషన్లు దాఖలు ..**

**శంభునిగూడెం సర్పంచ్ స్థానానికి ఒక్కటే నామినేషన్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 6:** మూడవ విడతలో నిర్వహిస్తున్న ఎన్నికల్లో భాగంగా జూలూరుపాడు మండలంలో 3, 4, 5 తేదీల్లో నామినేషన్ల ప్రక్రియను యంత్రాంగం చేపట్టింది. మండలంలో మొత్తం 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. నామినేషన్ స్వీకరణ తొలి రెండు రోజులు సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసేందుకు పెద్దగా ఆసక్తి కనబరిచినట్లు కనిపించలేదు. చివరి రోజు శుక్రవారం 4 గంటల సమయానికి మండలంలోని 6 నామినేషన్ల కేంద్రాలకు ఆయా గ్రామ పంచాయతీల నుంచి సర్పంచులు, వార్డు స్థానాలకు పోటీ కోసం నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థులు ఒక్కసారిగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల కేంద్రం పరిధిలో ఉన్న వారందరి నుంచి ఎంత ఆలస్యమైనా నామినేషన్లు స్వీకరించాల్సి ఉంది. దీంతో అప్పటికే పెద్ద ఎత్తున క్యూలో అభ్యర్థులు ఉండటంతో అర్ధరాత్రి వరకు కేంద్రాల వద్ద సందడి నెలకొంది. రిటర్నింగ్ అధికారులు, సహాయకులు అభ్యర్థుల నుంచి ఓపికగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేశారు. మొత్తం మీద 23 పంచాయతీల్లో 23 సర్పంచ్ స్థానాలకు గాను 124 నామినేషన్లు, 188 వార్డులకు 452 నామినేషన్లు దాఖలయ్యాయి. అనంతారం గ్రామపంచాయతీలో సర్పంచ్ స్థానానికి 5, 8 వార్డులకు 17 నామినేషన్లు, అన్నారుపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ 6, 8 వార్డులకు 13, బేతాళపాడులో సర్పంచ్ స్థానానికి 9, 10 వార్డులకు 43, బోజ్యాతండాలో సర్పంచ్ స్థానానికి 5, 8 వార్డులకు 21, చింతలతండాలో సర్పంచ్ స్థానానికి 4, 4 వార్డులకు 5, గాంధీనగర్ సర్పంచ్ స్థానానికి 5, 8 వార్డులకు 11, గుండెపుడి సర్పంచ్ స్థానానికి 4, 10 వార్డులకు 29, గుండ్లరేవు సర్పంచ్ స్థానానికి 5, 10 వార్డులకు 20, గురవాగుతండా సర్పంచ్ స్థానానికి 4, 6 వార్డులకు 12, కాకర్ల సర్పంచ్ స్థానానికి 7, 10 వార్డులకు 28, కరివారిగూడెం సర్పంచ్ స్థానానికి 3, 8



వార్డులకు 18, కొమ్ముగూడెం సర్పంచ్ స్థానానికి 8, 8 వార్డులకు 25, కొత్తూరు సర్పంచ్ స్థానానికి 5, 8 వార్డులకు 18, మాచినేనిపేట సర్పంచ్ స్థానానికి 7, 8 వార్డులకు 16, మాచినేనిపేట సర్పంచ్ స్థానానికి 8, 10 వార్డులకు 24, నల్లబండబోడు సర్పంచ్ స్థానానికి 5, 4 వార్డులకు 10, పడమట నర్సాపురం సర్పంచ్ స్థానానికి 3, 10 వార్డులకు 26, పాపకొల్లు సర్పంచ్ స్థానానికి 11, 12 వార్డులకు 54, సాయిరాంతండా సర్పంచ్ స్థానానికి 3, 6 వార్డులకు 10, శంభునిగూడెం సర్పంచ్ స్థానానికి 1, 6 వార్డులకు 6, సూరారం సర్పంచ్ స్థానానికి 8, 8 వార్డులకు 16, వెంగన్నపాలెం సర్పంచ్ స్థానానికి 5, 10 వార్డులకు 20, వినోబానగర్ సర్పంచ్ స్థానానికి 3, 8 వార్డులకు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. పాపకొల్లు సర్పంచ్ స్థానానికి11, 12 వార్డులకు 54, బేతాళపాడు సర్పంచ్ స్థానానికి 9, 10 వార్డులకు 43 నామినేషన్లు అత్యధికంగా దాఖలయ్యాయి. 6వ తేదీన నామినేషన్ పరిశీలన, చెల్లుబాటులో ఉన్న నామినేషన్లు కూడా ఇదే రోజు అధికారులు ప్రకటించనున్నారు. అయితే శంభునిగూడెం సర్పంచ్ స్థానానికి 1, 6 వార్డులకు 6 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఈ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే వెంగన్నపాలెం, వినోబానగర్, కాకర్ల గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అవుతాయనే వాతావరణం ముందు ముందు నుంచి కనిపించినా కానీ, నామినేషన్లు జోరుగా పడటంతో ఆ గ్రామాల్లో ఏకగ్రీవం కోసం ఇంకా చర్చలు ముమ్మరంగానే సాగుతున్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్...



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రైని కలెక్టర్ సౌరబ్ శర్మ కొత్తగూడెం సహకార సంఘం అధ్వర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా సుజాతనగర్ ధాన్యం ఆరబెట్టుకొన్న రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను అడిగితెలుసుకొన్నారు. ఈ కార్యక్రమం లో సుజాతనగర్ మండల తహసీల్దార్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి నర్మధ, ఏఈఓ ప్రనుషా, సిబ్బంది రైతులు పాల్గోన్నారు.




# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**

**కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్**




**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మద్యం, నగదు, ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సుమారుగా అధికారులు, సిబ్బంది కలిసి మొత్తం 100 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులంతా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 6:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మాత, విద్యావేత్త, అంటరానితనం నిర్మూలనకు పోరాటం చేసిన మహా నేత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, దుద్దుకూరి సుమంత్, వేల్పుల నరసింహారావు, ధారావత్ రాంబాబు, న్యూ డెమోక్రసీ మాస్ లైన్ పార్టీ నాయకులు ఏదులపురం గోపాలరావు, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, నర్వనేని పుల్లారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పత్తిపాటి మోహన్, ఇల్లంగి సుందర్రావు, మంద బాబు, వెంకటప్పయ్య, వీరభద్రం, నాగయ్య, మంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు. జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హలావత్ వంశీకృష్ణ హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంచిపోగు నరసింహారావు, దిబ్బెందుల కిరణ్ కుమార్, పసుపులేటి పవన్, చల్లగుండ్ల సతీష్, ఉదయ్, సాగర్, మందా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 63వ హోంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు
వేడుకలకు హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** పోలీసు శాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా శాంతి కపోతాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో భాగంగా పనిచేస్తున్న హోంగార్డ్స్ ఆఫీసర్స్ నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సుందరంగా అలంకరించిన వాహనంలో పరేడ్ నందు పాల్గొన్న 06 హోమ్ గార్డ్స్ ప్లాటూన్స్ ను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై,పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు,ఎన్నికల సమయంలో, రోజువారీ విధులలో హోంగార్డ్ ఆఫీసర్స్ అంకితభావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతాయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని వారి సేవలను కొనియాడారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు. హోంగార్డ్స్ ఆఫీసర్స్ సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవీ విరమణ పొందుతున్న 02 మంది హోంగార్డ్స్ ఆఫీసర్లకు, హోంగార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హోమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐ నరసింహారావు, ఇతర అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఆర్ఐలు హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా హోమ్ గార్డ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంకర్లు మరింత చురుకుదనంతో పనిచేయాలి

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యాలు పూర్తిచేయడంలో బ్యాంకర్లు మరింత చురుకుదనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శనివారం ఐడిఓసీ సమావేశ మందిరంలో డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశంలో ఆయన బ్యాంకర్లు, జిల్లా శాఖాధికారులతో రుణాల పురోగతిని సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్–సెప్టెంబర్ మధ్య వివిధ రంగాల్లో రుణాల విడుదల వివరాలు వెల్లడించారు. వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 2138.26 కోట్లు, ఎం ఎస్ఎంఈ రంగంలో 847.80 కోట్ల లక్ష్యానికి గాను 439.84 కోట్లు, విద్యా రుణాల్లో 6.96 కోట్లు, హౌసింగ్ లోన్లలో 10.84 కోట్లు, ఇతర రంగాల్లో 35.09 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం లక్ష్యాల్లో 53.33 శాతం సాధించినట్లు తెలిపారు. రైతుల రుణ రేన్యూవల్పై అవగాహన కల్పించి, వ్యవసాయ శాఖతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, లబ్ధిదారులు సకాలంలో బ్యాంకులకు చెల్లించే విధంగా శాఖలు పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో మునగ సాగు విజయవంతంగా కొనసాగుతుందనీ, ఇప్పుడు రైతుల ఆర్థిక అభివృద్ధికి సమీకృత వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా తీసుకెళ్లే సమయం వచ్చిందని అన్నారు. ప్రత్యేకంగా చేపల పెంపకం యూనిట్ల స్థాపనపై ఆయన వివరించి మాట్లాడుతూ... ఒక్క చేపల పెంపకం యూనిట్ స్థాపనకు సుమారు రూ.4.5 లక్షలు ఖర్చవుతుందని, అందులో చేప పిల్లల కొనుగోలు, ఫీడ్, ట్యాంకులు,షెడ్, ఏరేషన్ పరికరాలు, నిర్వహణ సామగ్రి వంటి అంశాలు ఉంటాయని, ఆధునిక బయోఫ్లాక్ టెక్నాలజీ, పౌండ్–బేస్డ్ మోడళ్లతో ఈ యూనిట్లు సంవత్సరం పొడవునా ఆదాయం అందిస్తాయని వివరించారు. సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే ప్రతి 90–120 రోజులకు ఒక చక్రం పూర్తవుతూ, రైతులకు గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉందని, పెట్టుబడి కొద్దికాలంలోనే తిరిగి వచ్చే అవకాశముందని తెలిపారు. కౌజు పిట్టల పెంపకంద్వారా నెలకు 10,000 ఆదాయం వస్తుందని, కూరగాయల సాగు వంటి యూనిట్లతో కలిపి చేపల పెంపకం చేస్తే రైతుల నెలవారీ ఆదాయం మరింత పెరగగలదని అన్నారు. ఈ సందర్భంగా చిన్నచిన్న కారణాలతో రైతుల రుణ దరఖాస్తులను తిరస్కరించడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి కోసం రుణాల మంజూరు కీలకమని, అనవసర ఆటంకాలు కలిగిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు బ్యాంకులు ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యూనిట్ల స్థాపనకు అనుమతి పొందిన దరఖాస్తులన్నీ మూడు రోజుల్లోగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ అధికారి గౌతమి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, అన్ని బ్యాంక్ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఏకగ్రీవంగా రెండు గ్రామ పంచాయతీలు

బరిలో.. 12 గ్రామ పంచాయతీలు

**చంద్రుగొండ ప్రభాతవార్త** మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా శనివారం సాయంత్రం వరకు ఎన్నికల ఆర్వోలు ఇచ్చిన సమాచారం మేరకు మంగయ్య బంజర గ్రామపంచాయతీ సర్పంచిగా మాలోత్ గోపాలకృష్ణ (గోపి) మరియు బెండలపాడు గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ గా బొర్రా లలిత ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల ఆర్వోలు అధికారికంగా తెలిపారు ఇకపోతే మండలంలోని 14 గ్రామపంచాయతీలో నుండి రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా ... 12 గ్రామపంచాయతీలలో ఈనెల 14న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇందులో సర్పంచు అభ్యర్థులు 33 మంది బరిలో ఉండగా .... 237 మంది... వార్డ్ సభ్యులు ఉన్నట్లు ఎన్నికల సహాయక అధికారి బయ్యారపు అశోక్ కుమార్ తెలిపారు




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## జిఎం దామోదర్ ను కలిసిన నూతన పిట్ కమిటీ



**రుద్రంపూర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** సింగరేణి కార్పొరేట్ ఏరియా సెంట్రల్ వర్క్ షాప్ లో నూతన పిట్ కమిటీనీ జిఎంకి పరిచయం చేశారు.పిట్ కార్యదర్శిగా ఎ.నరేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులుగా నరసింహ,పల్నాటి ప్రశాంత్,రవి, అడ్వైసర్లుగా కే.రాజేశ్వరరావు, బి.రవీందర్,కొండలింగం, నీ ఎన్నుకున్నట్టు వంగ వెంకట్, రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపి నియామకపాత్రాన్ని అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంకోసం పిట్ కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఉత్పత్తి ఉత్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. సెంట్రల్ వర్క్ షాప్ లో ఎఐటియుసి పిట్ కార్యదర్శి ఎ.నరేష్ కు, నూతన కమిటీ నాయకులకు ఈ సందర్భంగా సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సెంట్రల్ వర్క్ షాప్ లో గుర్తింపు సంఘం పిట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు యాజమాన్యం తో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తాం అని పిట్ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.సెంట్రల్ వర్క్ షాప్ లో నిస్వార్థంగా పని చేసే కార్యకర్తలకు పిట్ కమిటీలో ముఖ్య బాధ్యతలు అప్పజెప్పి ఉత్సాహంతో పని చేసే యువకులను ఏన్నుకున్నందుకు ఎఐటియుసి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు,పిట్ కార్యదర్శి ఎ.నరేష్ మాట్లాడుతూ ఎఐటియుసి,అగ్రనాయకత్వానికి, బ్రాంచ్ నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ కార్మిక సమస్యల విషయంలో రాజీలేకుండ పోరాడుతానని మేనేజ్మెంట్,యూనియన్ నాయకుల సహకారంతో ఎలాంటి కార్మికుల సమస్యలు అయిన త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## సింగరేణి మెడికల్ బోర్డు తీరుపై టీబీజీకేఎస్ నిరసన

ఆర్జీ 1 జిఎం ఆఫీస్ ముందు ఒకరోజు నిరసన దీక్ష



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** గత రెండు సంవత్సరాలుగా సింగరేణి కార్మికుల పట్ల యాజమాన్యం మెడికల్ బోర్డు పైన వ్యవహరిస్తున్న శైలికి నిరసనగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష ఆర్ జీ వన్ జిఎం ఆఫ్ ఎదుట జరిగింది. ఈ దీక్ష కార్యక్రమం లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుగంటి చందర్, పుట్ట మధుకర్ పాల్గొన్నారు.. రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్నప్పుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆదేశాల మేరకు 80 శాతం సింగరేణి కార్మిక వర్గానికి కారుణ్య నియామకం కింద ఇన్వాల్యుడేషన్ చేయగా ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన నాటి నుండి ఆరు బోర్డులు మాత్రమే నిర్వహించి అందులో ఒక బోర్డు రిఫరల్ ఫర్ హైయర్ సెంటర్ వారికి నిర్వహించి ఎనిమిది నెలలు పైబడి అన్ఫిట్ లో ఉంచబడిన కార్మికులను 55 మందిలో ఐదుగురు మాత్రమే అన్ఫిట్ చేయడం అన్యాయమని అన్నారు. ఈ దీక్ష కు టీబీజీకేఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, రామ్మూర్తి, నూనె కొమరయ్య, పార్లపల్లి రవి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు గడప రాజయ్య,తుమ్మ శ్రీనివాస్, బోరింగ్ శంకర్, అశోక్ ఆంజనేయులు, టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ రోబోటిక్స్ ఒక సాంకేతిక విప్లవం

**ఏఐ రోబోటిక్స్ ఎక్స్పో 2025 ప్రారంభోత్సవం లో సీఐ రమేష్**

**మధిర డిసెంబర్ 6 ప్రభాతవార్త**

ప్రపంచానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్ సిస్టం ఒక సాంకేతిక విప్లవమని మధిర పట్టణ సీఐ దోమల రమేష్ అన్నారు. శనివారం పట్టణంలోనిసెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో ఏఐ రోబోటిక్స్ ఎక్స్పో!! 2025 ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిఐ రమేష్ ఏఐ రోబోటిక్స్ జీవితాన్ని సురక్షి తంగా వేగంగా సౌకర్యవంతంగా మరియు మెరుగైన నాణ్యతతో మార్చుతున్న శక్తివంతమైన టెక్నాలజీ అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ థామస్ మాట్లాడుతూ ఈ ఏఐ రోబోటిక్స్ ఆరోగ్య విద్యారంగంలో పారిశ్రామిక రంగంలో చాలామార్పులు తీసుకొస్తున్నాయని చెప్పడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్ బేబీ మాట్లాడుతూ ఏ ఐ రోబోటిక్స్ లో ఉద్యోగ అవకాశాలు భవిష్యత్తులో



రోబోటిక్స్ వల్ల వచ్చే మార్పులు గురించి చెప్పారు. తరువాత విద్యార్థులచే తయారు చేయబడిన రోబో ద్వారా ముఖ్య అతిథులకు పుష్ప గుచ్ఛాన్ని అందజేయడం జరిగింది. తర్వాత డ్రోన్ల సహాయంతో పుష్పాలను చల్లటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాఠశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సీనియర్ తెదేపా నాయకుడు ఏలయ్య మృతి

**మధిర డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మధిర మండలం వంగవీడు గ్రామం ఎస్సి కాలనీకి చ తెలుగుదేశంపార్టీ నాయకులు దర్శి ఏలయ్య( 65) శనివారం అనారోగ్యంతో మృతిచె ందారు. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం భౌతికకాయాన్ని సంద ర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాప సానుభూతిని తెలిపారు. ఏలయ్య మృతి పార్టీకి తీరని లోటు అని కుటుంబాన్ని పార్టీ ఆదు కుంటుందని రామనాథం అన్నారు. నాయకులు వంగాల రాంకోటి గుడిద వెంకటేశ్వర్లు పగిడిపల్లి భద్రయ్య గుడిద కృష్ణ ఉన్నారు

## సమాజ నిర్మాణం కోసం పోరాడిన కమ్యూనిస్టులే నేటి తరానికి ఆదర్శం

**సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు**

**మధిర డిసెంబర్ 6 ప్రభాతవార్త**

కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు.శనివారం మడుపల్లి గ్రామ సిపిఐ మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ ఊట్ల సాంబయ్య 12వ వర్ధంతిని మడుపల్లి సిపిఐ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగానిర్వహించారు.ముందుగా నేతలు సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో రవిబాబు,కొండలరావు మాట్లాడారు.మధిర ప్రాంత కార్మిక,పేద వర్గాల కోసం సాంబయ్య అనేక పోరాటాలు నిర్వహించి సమస్యల



పరిష్కారం కోసం కృషి చేశారన్నారు.సాంబయ్య సమస్యలపై పోరాడే తీరుని గుర్తించిన మడుపల్లి గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధికి సమర్థుడైన నాయకుడు సాంబయ్యేనే అని భావించిన గ్రామ ప్రజలు ఆయన్ని మూడు దఫాలుగా సర్పంచిగా గెలిపించుకున్నారని చెప్పారు.ఎక్కడైనా కమ్యూనిస్టులు బలపడితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మంగ శేషగిరిరావు, జల్లా బ్రహ్మం, మడపల్లి గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వల్లభి గ్రామ చరిత్రలోనే తొలిసారి గ్రామ పంచాయితీ ఏకగ్రీవం

**గ్రామ అభివృద్ధికి అన్ని పార్టీల నాయకుల ఏకాభిప్రాయం**

**మేజర్ గ్రామపంచాయతీ ఏకగ్రీవం సర్పంచుగా బిచ్చాల బిక్షం.**



ముదిగొండ ప్రభాతవార్త రెండవ దశ మండలంలో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికల్లో వల్లభి మేజర్ పంచాయతీ ఏకగ్రీవంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్,ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీలు తొలి బోణి కొట్టాయి.వ ండలంలో ఈనెల 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు సమావేశమై చర్చించుకొని,చర్చలు ఫలించి,ఇరు పార్టీల నేతలు,సర్పంచ్ అభ్యర్థులు,రెబల్స్ అభ్యర్థుల అంగీకారంతో వల్లభి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నామినేషన్ల ఉపసంహరిం చుకొని,గ్ర ామపంచాయతీని ఏకగ్రీవం చేసుకున్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన బిచ్చాల బిక్షం,ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఏనుగుల రమేష్ ను ఖరారు చేస్తూ ఎన్నికల అధికారులు ప్రకటించారు. పంచాయతీలో 15 వార్డులు ఉండగా ఆరు వార్డులు కాంగ్రెస్ పార్టీకి,8 వార్డులు బిఆర్ఎస్ పార్టీ వార్డ సభ్యులు ఏకగ్రీవమైయ్యారు.దీంతోభావనలు వ్యక్తం అవుతున్నాయి.మండలంలో 24 గ్రామపంచాయతీల సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తుల కేటాయించారు.14న ఎన్నికలు జరగనున్నాయి. గుర్తులు ఇవే, మండలంలో ఈనెల 24న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సర్పంచ్,వార్డు సభ్యుల,అభ్యర్థులకు శనివారం ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు.సర్పంచ్ అభ్యర్థులకు బ్యాట్,ఉంగరం,ఫుట్బాల్,కత్తెర,వార్డు సభ్యులకు గౌను,గ్యాస్ పొయ్యి గుర్తులను ఎన్నికల అధికారులు కేటాయించారు.పోటీలో ఉన్న అభ్యర్థులు ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.గుర్తులు చూపిస్తూ ఇంటింటి ప్రచారంలో నిమగ్నమయ్యారు.ఈనెల 12 వరకు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది.14న ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. ఫోటోరైటఅప్.సీఐ మురళి(ఫైల్ ఫోటో).ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి. సీఐ వద్దేపల్లి మురళి. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలువతెలంగాణ ముదిగొండ.ఈనెల 14న మండలంలో రెండో దశ జరగనున్న 24 గ్రామ పంచాయతీల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీలు నాయకులు,కార్యకర్తలు,ఓటర్లు సహకరించాలని సిఐ వద్దేపల్లి మురళి కోరారు.శనివారం ఆయన ముదిగొండలో విలేకరులతో మాట్లాడారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మురళి హెచ్చరించారు. భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షి ంచేది లేదని సీఐ మురళి స్పష్టం చేశారు.గ్రామాలలో పోలీస్ శాఖ పర్యవేక్షణ ఉంటుందని సీఐ చెప్పారు.గ్రామాలలో ఘర్షణలు,అల్లర్లకు,తావిస్తే ఎంతటి వారినైనా వదలబోమని,చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని సీఐ మురళి పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులకే గ్రామాల్లో ఓటు అడిగే హక్కు ఉంది

**ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది**

**ముదిగొండ ప్రభాతవార్త**

ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మధిర నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల్లో సేవ చేసిన పార్టీగా బిఆర్ఎస్ కే ఓటు అడిగే నైతిక హక్కు ఉందని ఆయన తెలిపారు.ఎన్నికలను బెదిరింపులతో ఏకగ్రీవం చేసే ప్రయత్నాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదని విమర్శించిన కమల్ రాజు, అధికారం శాశ్వతం కాదు.. ప్రజల్లో ఉండాలి. పదేళ్లపాటు గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్‌దే" అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో కొత్త గ్రామాలు, కొత్త మండలాల ఏర్పాటు కేసీఆర్ నేతృత్వంలోనే సాధ్యమైందని ఆయన గుర్తు చేశారు. గత పాలనలో పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిగా మోసమేనని ఆరోపించిన కమల్ రాజు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, అత్తలకు రూ.4000 పెన్షన్, కోడళ్ళకు




రూ.2500, ఆడపిల్లలకు స్కూటీలు, కల్యాణలక్ష్మి కి తులం బంగారం, మహాలక్ష్మి పథకంలో ఉచిత గ్యాస్ వంటి హామీలన్నీ ఎక్కడో పోయాయని వ్యాఖ్యానించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఈ మోసాలను ప్రజలకు చేరవేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, బంక మల్లయ్య, కోట బాబు, కోటి అనంతరాములు, మాజీ సర్పంచ్ అమరయ్య, లాలూ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాప్‌లపై పోలీసుల దాడులు

**– అక్రమ మద్యం అమ్మకాలపై కేసు నమోదు**

**ముదిగొండ ప్రభాతవార్త**

ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు శనివారం ముదిగొండ ఎస్సై కృష్ణప్రసాద్ సిబ్బందితో కలిసి మండలంలోని పలు ప్రాంతాల్లో బెల్ట్‌షాప్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా గోకినేపల్లి గ్రామంలోని గుంజులూరి అశోక్‌కు చెందిన కిరాణా షాపులో అక్రమంగా నిల్వ చేసి అమ్ముతున్న సుమారు రూ.10,000 విలువైన మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించిన పోలీసులు, సదరు అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అక్రమ మద్యంపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఎవరైనా ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ మురళి హెచ్చరించారు.



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి.

**తిరుమలగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండల కేంద్రంలో ఎక్స్ రోడ్డ పూలే అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వర్ధంతి కార్యక్రమంలో తిరుమలగిరి మండల రాజకీయ పుర ప్రముఖులు సామాజిక ప్రజాసంఘాల నాయకులు డాక్టర్లు లాయర్లు జర్నలిస్టులు ఉద్యోగస్తులు విద్యార్థులు బీసీ సంఘాల నేతలు నాయకులు అందరూ కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పై నరేష్ ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు కందుకూరు సోమన్న మాదిగ చిప్పలపల్లి నాగార్జున కొత్తగట్టు మల్లన్న కందుకూరి అంబేద్కర్ పేరాల వీరేష్ కందుకూరి ప్రవీణ్ జమిలాల్ గిలకత్తుల రామ్ గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏన్కూరు,డిసెంబర్ 06, ప్రభాతవార్త



:సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏన్కూరు ఎస్ఐ నారబో యిన సంధ్య అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులో పోలీస్ స్టేషన్ సమీ పంలో సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ.. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని..గుర్తు తెలియని వ్యక్తు లు నుంచి వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరు సై బర్ నేరాలపై అవగాహన పెంచుకొని..మరికొందరికి అవగాహన కల్పించాల న్నారు.గుర్తుతెలియని వ్యక్తులు కాల్ చేస్తే బ్యాంకు వివరాలు..ఓటిపిలు పం చుకోవద్దన్నారు.ఫోన్ల లో ఓటీపీ.. ఓఎల్ఎక్స్..పేటీఎం..ఫోన్ పే..గూగుల్ పే.. ఈకేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే చెప్పకూడ దన్నారు.బ్యాంకు ఖాతాలకు స్ట్రాంగ్ పాస్ వర్డ్ లను సెట్ చేసుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్ర త్తగా ఉండాలని ఆమె అన్నారు.ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా అవుతున్నాయని..వాటిని ప్రతి ఒక్కరు నిరోధించేందుకు అప్రమత్తంగా ఉం డాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.చదువుకున్న వాళ్లు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. వా ట్సాప్..ఫేస్ బుక్కు..ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువ గా వాడుతు న్నారని..వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలన్నారు.సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండి..అనవసరమైన లింకులు..ఉచిత ప్రకటనలు..ఉద్యోగం పేరట వచ్చే ఫోన్ కాల్ ప్రజలు స్పందించి నష్టపోవద్దని ఆమె హెచ్చరించారు.ఎవరై నా సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు వెంటనే డయల్ చేసి ఫి ర్యాదు చేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పా ల్గొన్నారు.

## రాజ్యాధికార సాధనకై బీసీలంతా ఏకం కావాలి

ఏన్కూరు,డిసెంబర్ 06, ప్రభాత వార్త

:రాజ్యాధికార సాధనకై బీసీలంతా ఒక తాటి మీదకు వచ్చి ఏకం కావాలని.. లేకుంటే బీసీలు..బీసీలు గానే మిగిలిపోతారని బీసీ జేఏసీ నాయకులు కొ వ్వూరి నాగేశ్వరరావు..వర్ద బోయిన బాబు అన్నారు.బీసీ రిజర్వేషన్లు అమ లు చేయలేదని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరాచారి పటానికి మండల కేంద్రమైన ఏన్కూరులోని ప్రధాన సెంటర్ పక్కన బీసీ సం ఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొవ్వూరి నాగేశ్వరరావు.. వరదబోయినబాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు..42 శాతం రిజ ర్వేషన్లు కల్పిస్తామని ఆశ పెట్టి ఉన్న రిజర్వేషన్లు పదిహేడు..శాతానికి కుదిం చాడని..బీసీలలో అనైక్యత కారణంగానే రాజకీయ పార్టీలు నాయకులు బీ సీలను మోసం చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర జనాభాలో అరవై శాతం ఉన్న బీసీలను వివిధ ప్రలోభాల కు గురిచేసి బీసీలను అణగతొక్కుతున్నారని అ న్నారు.రాబోయే కాలంలో బీసీలంతా ఏకమై రాజ్యాధికారాన్ని సాధించే దిశ గా ఎస్.సీ..ఎస్.టీ



వర్గాలను కలుపుకుని పోరాడాలని పిలుపునిచ్చారు.యు వకులు ఆవేశాలకు లోనై ఆత్మహత్యలు చేసుకోవద్దని సంయమనం పాటించి సమస్యల సాధ నకై పోరాడాలని కోరారు.ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరాచారి ఆత్మకు ప్రశాం తత చేకూరాలని రెండు నిమిషాలు మోనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ముదిగొండ నాగేశ్వ రరా వు,పొట్లంపల్లి శ్రీనివాసరావు,మోరబోయిన కృష్ణ,దేసిన్ని గణేష్,కంభం పాటి రంగారావు,లేళ్ల నర్సింహారావు,ఎస్.సీ సంఘనాయకులు కొపెల రామా రావు,ఇటికాల రాజు,వజినేపల్లి ధరగయ్య,సత్యనారాయణ, పా ల్గొన్నారు.

# మానే ప్యానల్ గెలుపు కోరుతూ ఎమ్మెల్సీ ప్రచారం ...!

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం,గోండ్వాన దండకారణ్యం పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతుతో బిఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, ఈ కూటమి వార్డు సభ్యుల విజయాలను కోరుతూ పట్టణంలోని 15,17 వార్డులో ఎమ్మెల్సీ తాత మధు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. భద్రాచలం గ్రామ సర్పంచిగా అన్ని అర్హతలు ఉన్న మానే రామకృష్ణ గెలిచి తీరుతారని ఆయన జోష్యం చెప్పారు. ప్రజలకు సేవ చేసే వారిని ప్రజలు గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. ఆనాటి బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగా ఉపకరించాయో ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈనెల 11వ తేదీన జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్



కూటమిని గెలిపించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ,స్థానిక నాయకులు వార్డ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో డా.బీ.ఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :



భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు పూలమాల ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, అందరికీ సమాన హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా నాయకురాలు బి.సరోజినీ, ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్,డి. కృష్ణమూరి ,కోశాధికారి నాళం సత్యనారాయణ, సహాయ కోశాధికారి ఉపాధ్యక్షులు ఎస్.రాజబాబు, నాయకులు దాసు, కొండ వెంకటేశ్వర్లు, బి.రాజు, ఐ.వి.సత్యనారాయణ, కొండలరావు,చింతా రాధాకృష్ణ,మల్యాల కిషన్, రావు తదితరులు చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరు పాటించాలి

గుగులోత్ తార బాయ్

చుంచుపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా చుంచుపల్లి మండలం, బాబుక్యాంపు గ్రామ పంచాయతీ 1వ వార్డ్ లో వున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బాబుక్యాంప్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ తార బాయ్, 14 మంది వార్డ్ అభ్యర్థులు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ తార బాయ్ మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్, వార్డ్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులతో కలిసి ప్రచారం మొదలు పెట్టడం జరిగింది.

## మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డా.బీ.ఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం భద్రాచలం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట దేవదానం మాట్లాడుతూ.... ఈ దేశంలో అణగారినవర్గాలందరికీ స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రతత్వం కోసం పెద్ద యుద్ధమే చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని, ఈ దేశానికి దిశా దశ చేసిన గొప్ప దర్శనికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్,సెక్రటరీ శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు,మాదిగ జేఏసీ నాయకులు ముద్దా పిచ్చయ్య, గురజాల వెంకటేశ్వర్లు, తోకల దుర్గాప్రసాద్, విసంపల్లి ముత్యం, బొక్క పున్నయ్య గుండె సుహాసిని, వలదాసు వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు

## బహుజనులకు రాజ్యాధికం దక్కేవరకు పోరాడుతాం

జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

బహుజనులకు రాజ్యాధికారం దక్కేవరకు పోరాడుతామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమసమాజ



స్థాపకుడు,బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త,న్యాయకోవిదుడని అంటరానితనం, కుల వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు వీరు నాయక్,కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్, వినయ్, గజ్జెల శంకర్ తదితరులు పాల్గొన్నారు




## జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ ఆరో తేదీని బ్లాక్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అడిషనల్ డీసీపీ లా!!అర్డర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్ హోటల్స్ దేవాలయాలు, షాపింగ్ మాల్స్, రద్దీ ప్రాంతాలు, చారిత్రక కట్టడాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు. బ్లాక్ డే సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు చేపట్టారు. ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మొద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వ్యాప్తి చేసే వారిపై నిఘా పెట్టారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకుంన్నారు.

## కానిస్టేబుల్ కు సిపి అభినందన

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అల్ట్రా రన్నర్స్ కోసం నిర్వహించే12 గంటలు సోలో రన్ లో భాగంగా నవంబర్ 29 నుండి 30 వరకు హైదరాబాద్ లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన రన్ లో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె. సురేష్ బాబు పాల్గొన్నారు. మొత్తం 400 మీటర్స్ ట్రాక్ పైన 254 రౌండ్స్ (101.6 కిలోమీటర్లు) రన్ పూర్తి చేసి 3వ స్థానంలో నిలిచారు.. ఈ నేపథ్యంలో ఈరోజు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కానిస్టేబుల్ ను అభినందించారు.

## ఆకాశమే హద్దుగా ఎదగండి ఉన్నత శిఖరాలను అధిరోహించండి

### జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 6 ప్రభాత వార్త:



బాలికలు మంచి చదువులతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూఆకాశమే హద్దుగా ఎదిగి, ఉన్నత శిఖరా లను అధిరోహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని పిలుపునిచ్చారు.. బాలికల కేటగిరి లో రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ , జూనియర్ కాలేజ్ వైరా కి చెందిన బాలికలు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా వారిని అభినందించారు. పెసర ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ, రూబీ, ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు అధికారులను ఈ సందర్భంగా అభినందించారు.

# జీవనోపాధికి చేయూతనిస్తాం

### నిరుపేద మహిళలను ఆదరిస్తాం :డా.మురళీకృష్ణ

వైరా టౌన్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త)



వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా మందిరంలో శనివారం ఇందిరమ్మ కాలనీ కి చెందిన నిరుపేద మహిళ గణేశుల కుమారి కి కుట్టు మిషన్ ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వైబుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కాప మురళి కృష్ణ మాట్లాడుతూ, జీవనాపాధి కోసం మహిళలకు చేయూతనందిస్తామని నిరుపేద మహిళలను ఆదుకుంటున్నామని తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంతోమంది మహిళలకు జీవనోపాధి కోసం అన్ని రంగాల్లో వారికి చేయూత అందించి ఆదుకున్నామని తెలిపారు. కుటుంబ పోషణ నిమిత్తం శిక్షణ పొందిన అనేక మంది మహిళలకు గత ఐదు సంవత్సరాలుగా కుట్టుమిషన్లు అందిస్తున్నామని మురళీకృష్ణ తెలిపారు. నిహారిక పుట్టినరోజు పురస్కరించుకొని మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు నిరుపేద మహిళ కు కుట్టు మిషన్ ఇచ్చి ఆదుకోవడం మంచి కార్యక్రమం అని అన్నారు. పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా ఐ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు, వజినేపల్లి చక్రవర్తి, నల్లమోతు లక్ష్మీనారాయణ, రంగా సత్యనారాయణ, అబ్బూరి రమేష్, కొల్లా రాంబాబు, షిరిడి సాయిబాబా మందిరం కమిటీ సభ్యులు తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా క్రీడోత్సవాలు

### విద్యార్థులు విద్యతో పాటు ఉన్నత విలువలు కలిగి ఉండాలి

### చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 6, ప్రభాత వార్త:



స్థానిక పుట్ట కోట రోడ్డు లోని శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ క్యాంపస్ లో మూడు రోజులపాటు జరిగిన క్రీడా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ముగింపు ఉత్సవాలలో భాగంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆరు ఫ్యూచర్ పాత్ వేస్ అనే ప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ విద్యా విధానం రూపొందించబడిందని, ఇది విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపకరిస్తుందని, మంచి ఇంగ్లీష్ కమ్యూనికేషన్ తో ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థి నిలదొక్కుకునే విధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీ.జీ.ఎం. చేతన్ మాథూర్, పాఠశాల ప్రిన్సిపల్ జయసుధ, ఒలంపియాడ్ ప్రిన్సిపల్ టి. ఎల్. ఎన్. శర్మ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఈశ్వర చారి ఆత్మ బలిదానం బాధాకరం

### ఆర్జేసి కృష్ణ

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 6 ప్రభాత వార్త:



బీసీ రిజర్వేషన్ల పెంపుదల కోసం ఈశ్వరాచారి ఆత్మబలిదానం చేసుకోవడం బాధాకరమని బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్ల పట్ల అనుసరిస్తున్న వైఖరి పట్ల ఆందోళన చెందిన ఈ శ్వరా చారి ఆత్మబలిదానం చేసుకోవడం జరిగిందని అన్నారు. బీసీలు ఎవరూ క్షణికావేశానికి లోనుకావద్దని కోరారు. పోరాటాల ద్వారా రిజర్వేషన్లను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్ లో ఇటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి తో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, కూరాకుల నాగభూషణం, కత్తి నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మెడికల్ బోర్డ్ జాప్యం లేకుండా యధావిధిగా నిర్వహించాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 06:



సింగరేణి సంస్థ రామగుండం 1 ఏరియా జి యం అఫీస్ ముందు టి బి జి కె యస్ తలపెట్టిన నిరసన దీక్షలో మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున బ్రాంచి కమిటీ నాయకులు తరలి వెళ్లి నిరహార దీక్షలో పాల్గొన్నారు. అనంతరం ఆయన సింగరేణి యాజమాన్యం గత రెండు సంవత్సరాలుగా మెడికల్ బోర్డ్ నిర్వహణలో చేస్తున్న జాప్యాని తొలగించి రెగ్యులర్ గా మెడికల్ బోర్డ్ లు కొనసాగించాలని, కార్మిక వర్గం ఐక్యంగా కలసి ఉద్యమాలు చేసి మోసపూరిత విధానాలను తిప్పి కొట్టాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నిరసన దీక్ష టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిందని, ఈ కార్యక్రమానికి టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థ, కార్మిక హక్కుల పరిరక్షణ పై దిశ నిర్దేశం చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ బీ జీ కే ఎస్ నాయకులు కాపు కృష్ణ, సురేందర్ రెడ్డి, రామ్మూర్తి, పర్లపల్లి రవి, నూనె కొమరయ్య, బడికల సంపత్ కుమార్, బంగారి పవన్ కుమార్, మురళీకృష్ణ, గుగులోత్ రమేష్ నాయక్, పి కె నాగరాజు స్వామి మరియు అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన నేతలు

**కారేపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కారేపల్లి అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి గ్రామ మండల శాఖల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. .ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీ వివిధ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుల సంఘాలు నాయకులు వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన సబండ వర్గాలకు రాజ్యాంగం ద్వారా ఫలాలను అందించిన మహనీయుడు అని కొనియాడారు. తను రాసిన రాజ్యాంగం ద్వారా మన దేశ మే కాకుండా ఇతర దేశాలకు కూడా ఆదర్శం అన్నారు ప్రపంచ దేశాలు మన దేశం రాజ్యాంగం వైపు చూస్తున్నారన్నారు. అంతటి మహామూర్తికి నివాళులు సూచటం మనకు ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామని రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు సోమందల నాగరాజు కార్యదర్శి ఆదర్ల రామారావు జిలకర వెంకటాద్రి కొమ్ము ఉపేందర్ తొగర శ్రీను నందనూరి సురేష్ తడికమల్ల నరేష్ రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు శంకరు రావు మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు కుల పెద్దలు ఆదేర్ల అంజయ్య చెవుల శ్రీనివాసరావు పొక్కిలి యుగంధర్ సోమందుల రాములు ఆదర్ల వీరస్వామి చెవుల చందు సంఘం నాగయ్య తలారి అనిల్ ఆదర్ల నాగరాజు మహిళా నాయకురాలు పప్పుల నిర్మల తొగర లింగమ్మ బొందల సుష్మ నాయకులు మేదరి వీర ప్రతాప్ ఇమ్మడి తిరుపతిరావు షేక్ గౌసుద్దీన్ బానోత్ రామ్మూర్తి నాయక్ భీముడు తాజుద్దీన్ యాకూబ్ అలీ పాత్రికేయ మిత్రులు తేల శ్రీనివాసరావు పలికా శ్రీనివాసరావు తడికమల్లనరేష్ పిట్టల నాగరాజు ధైద జగదీష్ చెవుల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెరుగైన విద్యను ఎప్పటికప్పుడు అందించాలి

**.ఏన్కూరు,డిసెంబర్ 06, ప్రభాతవార్త :**

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మె రుగైన విద్యను ఎప్పటికప్పుడు అందించాలని ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డిప్యూటీ డైరెక్టర్ ఎన్ విజయలక్ష్మి సూచించారు.మండల పరిధిలోని మూలపోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఖ మ్మం జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి డిప్యూటీ డైరెక్టర్(డీ.డీ)యన్.విజయ లక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలకు చెందిన రికార్డులు..ఉపాధ్యాయ లెసన్ ప్లాన్ ను ఆమె పరిశీలించారు.విద్యార్థుల వసతి గృహమును తనిఖీ చేసి..సౌకర్యాలను ఆమె పరిశీలించారు. విద్యార్థుల తరగతి గదిలో కి వెళ్లి వి ద్యార్థులతో మాట్లాడి..వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.వారి సామర్థ్యంపై ఆమె సం తృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఆమె ఆరా తీశారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజనాలను పరిశీలించి..మెను అమలు తీ రును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల పరిసరాల ను..తరగతి గదులను..వంటగది..స్టోర్ రూమ్ లో నిల్వచేసిన నిత్యవసర స రుకులను..స్టాక్ రికార్డులను..పాఠశాల రికార్డులను ఆమె పరిశీలించారు.భ ద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఎంతో ప్రతి ష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉద్దీపకము అమలు తీరుతెన్నులను..మూడోవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థుల ఉద్దీపకము సామర్థ్యాలను.. తొమ్మిది..పదోవ తరగతి వి ద్యార్థుల వారి సామర్థ్యాలను ఆమె పరిశీలించారు. ఉపాధ్యా యులతో ఆమె సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్.విజయలక్ష్మి మాట్లాడు తూ..నాణ్యమైన విద్యతోపాటు.. నాణ్యమైన భోజనం కూడా అందించాలని ఆమె అన్నారు. గిరిజన విద్యాభి వృద్ధి కోసం అందరూ పాటుపడాలని..పదవ తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని..పదోవ తరగతి పరీ క్ష ఫలితాలలో నూరు శాతం ఫలితాల సాధన



కోసం యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని ఆమె కోరారు.ఆమె వెంట ఆఫీసు సిబ్బంది సీనియర్ అసిస్టెం ట్ రాంబాబు,జూనియర్ అసిస్టెంట్స్ నరసింహారావు,శ్రీనివాసరావు ఉన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి.నాగరాజు,డిప్యూటీ వార్డెన్ బి.రవి,సీనియర్ ఉపాధ్యాయులు డియస్.నాగేశ్వరరావు,ఉపా ధ్యాయులు బి.శోభన్, బి.రవి,కె.శ్యామల, వి.రమేష్, ఏ.సుస్మిత, ఎం.చందర్ రావు,జె.నాగే శ్వరరావు,పి.శ్రీనివాసరావు,డి. ఉషశ్రీ,టి.హర్యానాయక్ ఏ.యన్.యం.సౌందర్య పాల్గొన్నారు.

## వలస ఆదివాసి గ్రామంలో హెల్త్ క్యాంప్

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 06:**



మణుగూరు పీహెచ్ సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వలస ఆదివాసి గిరిజన గ్రామమైన పెద్దపల్లి లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం గృహ సందర్శన చేసి జ్వర సర్వే చేసి గర్భిణీ స్త్రీల ను గుర్తించిన్నట్లు, అనంతరం పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, దోమ తెరలు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లు రాంప్రసాద్, కృష్ణ, శైలజ, వెంకటమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల బరిలో నాలుగో సారి జాటోత్ జాయ్ లూసి

**కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయ తీ సర్పంచ్ బరిలో జాటోత్ జాయ్ లూసి నాలుగో సారి నిలిచారు.అందుకు సంబం ధించిన వివరాల్లోకి వెళితే....సర్పంచ్ గా మూడు దఫాలు వ్యవహరించిన లూసి నాలుగోసారి కూడా సర్పంచ్ బరిలో నిలి చారు.2004,2014లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆమె పోటీ ద్వారా సర్పంచ్ గా విజయం సాధించారు.2019లో ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.మరల ఇప్పుడు సర్పం చ్ బరిలో నిలవడం జరిగింది.ముచ్చర్ల గ్రామపంచాయతీ ఎస్టీలకు రిజర్వ్ కావ డం,గ్రామంలో ఎస్టీ ఓటర్ల సంఖ్య తక్కు వగా ఉండడంతో ఆమెకు కలిసొస్తోంది.

## అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం

**కారేపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మకర జ్యోతి పీఠం వద్ద శనివారం అయ్యప్ప స్వాముల కు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సాయి బాలాజీ బ్రిక్స్ అధినేత వంశీకృష్ణ యాదవ్, పావని దంపతుల ఆధ్వర్యంలో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని గురుస్వాములు గొడుగు శ్రీనివాసరావు, కేశగాని బాలకృష్ణ, మేకల సతీష్, స్మైల్ ఇంటర్నెట్ అనిల్, సమ్మయ్య, బాలాజీ హోటల్ యజమాని కన్నె స్వామి మారబోయిన రామచంద్రయ్య స్వాముల ఆధ్వర్యంలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణలో ఉన్న స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం మహా ప్రసాదంగా వర్ణించారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

**కారేపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సింగరేణి మండలం లో శుక్రవారం ముగిసాయి. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్ల చివరి రోజున 41 గ్రామపంచాయతీలకు 257 నామినేషన్లు 356 వార్డ్ మెంబర్లకు860 నామినేషన్ పత్రాలు అభ్యర్థులు అందజేశారు. మండలంలో 41 గ్రామపంచాయతీలకు సంబంధించి 13 కేంద్రాల ద్వారా నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా హెల్ప్ డెస్కును ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఏదైనా సమాచారం కావాలంటే తెలియని విషయాలు ఏమైనా ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా సంబంధిత పంచాయతీ కార్యదర్శుల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏర్పాటు చేశారు.




## ఆర్టీసీ కార్మికుల న్యాయ మైన సమస్యలు పరిష్కరించాలి

**సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్06:



మణుగూరు ఆర్టీసీ కార్మికులు గత 15 రోజులుగా వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని మణుగూరు ఆర్టీసీ డిపో ముందు చేస్తున్న రిలే దీక్షా శిబిరంను సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం లు సందర్శించివారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ మాట్లాడుతూ మణుగూరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కార్మికులు అనేక మంది రాత్రి వేళలో పనిచేసి కార్మికులు డ్యూటీ దిగి రెస్ట్ తీసుకోవటానికి రెస్ట్ రూమ్ లేకపోవటంతో కార్మికులు ఒత్తిడికిగురవుతున్నారని,నైట్, అవుట్ సర్వీస్ లకు రెస్ట్ రూమ్ ఎర్పాటు చేయాలని,మహిళలకు సపరేటు రెస్ట్ రూమ్ ఎర్పాటు చేయాలని,ఈపీసీ, కేఎంపీఎల్ వేధింపులు ఆపాలని కార్మికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ,అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా కార్మికులు నిరసన తెలియజేస్తున్న యాజమాన్యం ఎందుకు స్పందించటం లేదని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల బిక్షం, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 06:**

మణుగూరులో అంబేద్కర్ సేవా సమితి ఆద్వర్యంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించా రు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులు డాక్టర్ ఇన్నయ్య, పిండిగ వెంకట్, మయ్యా శ్రీనివాస్, వేర్పుల రవి , బేతం కిరణ్, నక్కా సురేష్, వేమూరి రఘు, తెల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...**

మణుగూరులో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 69 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు జిల్లా కొమ్ము హుస్సేన్ మాదిగ, బో యిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ ఉసికెల కొండయ్య మాదిగ పోడుతూరి ప్రసాద్ మాదిగ, నాగరాజ్ మాదిగ, కాజీపేట కృష్ణ మాదిగ, బిసి సంఘం నాయకులు రుద్ర నాగరాజు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఆవుల సర్వేస్వర రావుపాల్గొన్నారు.








## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ సూచనల మేరకు శనివారం జేకే కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సీనియర్ నాయకుడు సిలివేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, జెకె శ్రీనివాస్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చూపిన బాటలోనే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడానికి రాజ్యాంగంలో బాబాసాహెబ్ చొరవతో ఏర్పాటుచేసిన ఆర్టికల్ 3 ఎంతగానో దోహద పడిందని తెలిపారు. అనంతరం జెకె కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, కడకంచి పద్మ, చీమల సుజాత, వాంకుడోత్ తార,



నాయకులు నెమలి ధనలక్ష్మి, ఖమ్మం పాటి రేణుక, లాల్ సింగ్, కొక్కు సరిత, కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, రెహానా, దేరంగుల పోషం, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, చాంద్ పాషా, నీలం రాజశేఖర్, కావేటి రమేష్, వార రమేష్ కందాల రఘువీరారెడ్డి, బాసాని రాములు, మీర్జా బేగ్, గరికపాటి సంజీవరావు, లక్ష్మీనారాయణ, గుంటేటి రామస్వామి, వెన్నం కృష్ణార్జున, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చల్ల సముద్రం పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తాటి భిక్షంకు వ్యతిరేకంగా కూటమి అభ్యర్థికి మద్దతు ఇస్తున్న ఎల్లంపల్లి బుచ్చయ్య, సట్ల శ్రీను, మోడెం కోటయ్య, కాటూరి సతీష్ లను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. గత పదేళ్లలో టిఆర్ఎస్ పార్టీ చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలలో పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ



ఇండ్లు, ఆరోగ్యశ్రీ రూ. 10లక్షలకు పెంపు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం వంటి మరెన్నో పథకాలను కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు తాటి భిక్షం, దొంతు వెంకటేశ్వర్లు, యండి. సలీమ్, రమణ, నరాటి కోటి, నాగుల్ మీరా, మూతి బుచ్చయ్య, కుర్ర శ్రీనివాస్, కుర్ర అరుణ, మూతి చంద్రకళ, మూతి లక్ష్మయ్య, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఇల్లందు అర్బన్,డిసెంబర్ 6, ప్రభాతవార్త**



:బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా దిండిగల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు ఆర్టికల్ 3 ద్వారా సానుకూలత ఏర్పర్చిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి భారతీయుడు గర్వంగా చెప్పుకునే నాయకుడు బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగనాథ్, అబ్దుల్ నబీ, భావు సింగ్, దేరంగుల పోషం, ఉపేందర్, వీరస్వామి, లలిత్ కుమార్ పాసి, రవి, శ్రీను, మహేష్, ఇమ్రాన్, సర్దార్, శ్రీకాంత్, శివ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్ ఆనంద్ కు అభ్యర్థుల కృతజ్ఞతలుఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పూరించిన నోటరీ అడ్వకేట్ దంతాల ఆనంద్ ను అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు మండలం అన్ని పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ వార్డ్ సభ్యుల నామినేషన్ పత్రాలు స్రూట్నీలో అంగీకరించినట్లు అభ్యర్థులు అడ్వకేట్ ఆనంద్ కు తెలిపినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులందరూ విజయం సాధించాలని అడ్వకేట్ ఆనంద్ ఆకాంక్షించారు.

# రాజ్యాంగాన్ని ఓటు హక్కును రక్షించాలి

**తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల**

**ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



రాజ్యాంగాన్ని ఓటు హక్కుని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల అన్నారు. శనివారం ఇల్లందుకు వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యావంతులు ధనికులు ఎన్నికల్లో పాల్గొనాలని తెలిపారు. చాలామంది ఎన్నికలకు దూరంగా ఉండటం వల్ల ఓటింగ్ శాతం తగ్గుతుందని ఫలితంగా రాజ్యాంగం కల్పించిన హక్కును కోల్పోతున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అభివృద్ధిని రెండు సంవత్సరాలలో చేసిందని పేర్కొన్నారు. యువతకు మహిళలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. హైదరాబాద్ లాంటి మహానగరాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ఎన్నికల్లో ఓటు వేసేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారని అటువంటివారు చైతన్యవంతులై ఓట్లు వేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. చాలామంది ఓటింగ్లో పాల్గొనక పోవడం వల్ల దొంగ ఓట్లు పడుతున్నాయని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక శాఖలో పనిచేస్తున్న వారి సంక్షేమానికై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సాంస్కృతిక శాఖలో పనిచేసే వారికి హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అంతేకాకుండా కళాకారులకు డప్పు కీబోర్డ్ పాటల పాడేవారికి శిక్షణను ఇస్తున్నామన్నారు. సాంస్కృతిక శాఖలో 584 మంది అవసరం ఉండగా ప్రస్తుతం 524 మంది మాత్రమే పనిచేస్తున్నారని అన్నారు. కొత్తగా మరో 500 మందిని రిక్రూట్ చేసుకునేందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు. శాఖలో పనిచేసే వారికి మెడికల్ స్కీముల్లు, డెత్ ఎక్స్ గ్రేషియా వంటి స్కీములను అమలుపరిచేందుకు ప్రభుత్వంతో మాట్లాడినట్లు తెలిపారు. గుమ్మడి నరసయ్య లాంటి ప్రజా సేవకుడి జీవిత చరిత్రను సినిమా రూపంలో తీస్తుండడం గర్వకారణం అన్నారు. గుమ్మడి లాంటి రాజకీయ నాయకులు నేటితరం వారికి ఆదర్శప్రాయమని తెలిపారు. తన తండ్రి గద్దర్ రాజ్యాంగ రక్షణకు ఓటు విలువను తెలిపేందుకు ఎంతో కృషి చేశారని వెల్లడించారు. సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు గోచికొండ శ్రీదేవి సత్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మడుగు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ఆనంద్ కు అభ్యర్థుల కృతజ్ఞతలు

**ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పూరించిన నోటరీ అడ్వకేట్ దంతాల ఆనంద్ ను అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు మండలం అన్ని పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ వార్డ్ సభ్యుల నామినేషన్ పత్రాలు స్రూట్నీలో అంగీకరించినట్లు అభ్యర్థులు అడ్వకేట్ ఆనంద్ కు తెలిపినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులందరూ విజయం సాధించాలని అడ్వకేట్ ఆనంద్ ఆకాంక్షించారు.

## అణగారిన వర్గాల అశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఇల్లందు అర్బన్,డిసెంబర్ 6, ప్రభాత వార్త:**

అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించినపార్టీ ఇల్లందు పట్టణ మండల పార్టీ శ్రేణులు.భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ భీం రావుఅంబేద్కర్ 69వవర్ధంతి పురస్కరించుకొని ఈరోజు ఇల్లందు పట్టణంలోని జే కే బస్టాండ్ వద్ద గల భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం నందు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు, పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు పట్టణ సీనియర్ నాయకులు 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక..ఇల్లందు పట్టణ మండల పార్టీ శ్రేణులు మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు నేతలతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.అనంతరం బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అందించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ మరియు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడానికి రాజ్యాంగంలో బాబాసాహెబ్ చొరవతో ఏర్పాటుచేసిన ఆర్టికల్ 3 ఎంతగానో దోహద పడిందని అన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ గారు చూపిన బాటలోనే తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగిందని, రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని కొడియాడారు, దళిత కుటుంబం నుంచి వచ్చి అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ గారు నిలిచారంటూ చెప్పుకొచ్చారు. .ఇన్ని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారతదేశ అత్యున్నత రాజ్యాంగం ప్రపంచ దేశాలు సైతం కీర్తిస్తూ కొనియాడిన భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి విద్యుత్ దీపాలు ఆర్పివేసి గేట్లకు తాళాలు వేస్తారా అని ప్రశ్నించారు. ఎ.మా పార్టీ శ్రేణులపై ఈ విధంగానే దాడులు, నిర్బంధాలు, ప్రశ్నిస్తే కేసులు చేస్తే అంతకు రెండింతలు ఉత్సాహంతో ఉవ్వెత్తున ఎగిసిపడతాం, మాకు ఏమీ కొత్త కాదు కేసులు మాకు ఏమీ కొత్త కాదు ఎక్కడ వెనకడుగు వేయమని హెచ్చరించారు.పూలమాలవేసి అంజలి ఘటించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాల్ సింగ్, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, రెహానా ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్లు!!పట్టణ సీనియర్ మహిళా నాయకురాళ్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, కడకంచి పద్మ, చీమల సుజాత, వాంకుడోత్ తారా, మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోషం, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా ,యువజన విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, చాంద్ పాషా, నీలం రాజశేఖర్,పట్టణ నాయకులు కావేటి రమేష్,వార రమేష్ కందాల రఘువీరారెడ్డి, బాసాని రాములు, మీర్జా బేగ్, గరికపాటి సంజీవరావు, మండల నాయకులు పూదారి లక్ష్మీనారాయణ, గుంటేటి రామ సామి, వెన్నం కృష్ణార్జున, సోహెల్ పాల్గొనడం జరిగింది

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

*దమ్మపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జారె మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ వ్యక్తి సమానత్వం, న్యాయం, విద్య, అభివృద్ధి పొందాలన్న మహోన్నత లక్ష్యంతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే మనందరికి సమాన హక్కులు లభిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంభన కోసం దిశా నిర్దేశం చేస్తుందన్నారు. అందరికి సమాన అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాలను ప్రతీ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ప్రతిభా పరీక్షలతో మెరుగైన ఫలితాలు:ఎంఇఓ

*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

విద్యార్థులలో ప్రతిభాపరీక్షలు నిర్వహించడం వలన మెరుగైన ఫలితాలతో పాటు పోటీతత్వం పెరుగుతుందని ఎంఇఒ ప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం కాంప్లెక్స్ పరిధిలోని 5, 6, 7 తరగతుల విద్యార్థులకు ఎడ్యుకేషన్ స్పెషల్ వారి ఆధ్వర్యంలో తెలుగు ప్రతిభా పరీక్షలను హైస్కూల్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ విద్యార్థులందరికి ఒక చోట చేర్చి పోటీ పరీక్షలు నిర్వహిoచడం అభినందనీయమన్నారు. కాంప్లెక్సు ప్రధానోపా ధ్యాయురాలు పరుచూరి హరిత మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీ పరీక్షలో ప్రతిభకనబర్చిన వారికి నగదు బహుమతులు ఉంటాయని విద్యార్థుల ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, కాంప్లెక్సు స్థాయిలో మొత్తం 86 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, కాంప్లెక్సు కార్యదర్శి బివి సత్యనారాయణ, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు దుర్గయ్య, రమాదేవి, కాంప్లెక్సులోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

### !!ఎస్ఐ యయాతి రాజు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఎస్ఐ యయాతి రాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కేశప్పగూడెం గ్రామ పంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేయు అభ్యర్థులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల గురించి వివరించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయులతో ఎంఇఓ ప్రత్యేక సమావేశం

### ప్రశస్తు యాప్‌లో వివరాలు నమోదు చేయాలి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

ప్రశస్తు యాప్ ను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు నమోదు చేయాలని మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు తెలిపారు. స్థానిక జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బాలమేళా, పిల్లలను సిద్ధం చేసే విషయాలపై చర్చించారు. గ్రంథాలయ తరగతులు నిర్వహించాలని, గ్రీటింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా సామర్థ్యాలలో అగ్రభాగాన ఉండేవిధంగా ఎప్పటి పనులు అప్పుడు చేస్తూ సిలబస్‌ను కవర్ చేస్తూ నోట్‌బుక్స్ వర్క్ బుక్స్ కంప్లీట్ చేస్తూ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా మెనూను పాటించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్యా పాఠశాల నాయకులు రామ్మోహన్, సిద్ధాంతపు ప్రభాకరా చార్యులు, ఎం రామారావు, ఐఆర్పి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## భారతరత్న అంబేద్కర్‌కు ఘన నివాళి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

భారతరత్న డాక్టర్ బిఆర్అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా



మాలమహానాడు ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళి అర్పించారు. ఈ క్రమంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో రాజ్యాంగ, నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపబడిన మహానేత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు అల్లాడి వెంకట రామారావు, నూనె హనుమంతరావు, నండ్రు రమేష్, అశోక్, నెహ్రూ, చిరంజీవి, అప్పలరాజు, కరీమ్, నక్క జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలు లేకుండా చూడాలి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పట్టణంలో విద్యుత్ వైరిగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో కరెంట్ కోతలతో తీవ్రంగా నష్టపోతున్నామని కావున కరెంట్ కోతలు లేకుండా శనివారం ఎడిఇ వెంకటరత్నంను కలుసుకున్న యూనిన్ సభ్యులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకూ పట్టణంలో విద్యుత్ అంతరాయం లేకుండా సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.







## నిరుపేద మృతదేహానికి అంత్యక్రియలు

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 6 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మందలపల్లి గ్రామానికి చెందిన సుంకేల్లి వెంకటేశ్వరరావు మృతదేహానికి గౌతమ్ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు పాలడుగు అబ్బులు మాట్లాడుతూ సుంకేల్లి వెంకటేశ్వరరావు



అనారోగ్యంతో మృతి చెందారని ఆయన నిరుపేద కావడంతో వారి కుటుంబం అంత్యక్రియలు కూడా నిర్వహించే ఆర్థిక స్తోమత లేదన్నారు. వారు అంత్యక్రియలను గౌతమ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిర్వహించడం జరిగిందన్నారు. మందలపల్లి గ్రామానికి చెందిన అజీమ్ నిరుపేదలకు అండగా అనాథలకు, నిరుపేదల అంత్యక్రియలు చేయడానికి అవసరమైన సామాగ్రి, ఫిజర్ బాక్స్ లను స్వచ్ఛందంగా అందిస్తున్నారని కొనియాడారు. అంత్యక్రియల అనంతరం దాతలు దేవరపల్లి అజయ్ కుమార్, ఆటో యూనియన్ సభ్యులు సహాయంతో మృతుని కుటుంబ సభ్యులకు భోజన సదుపాయం కల్పించామని తెలిపారు. స్వచ్ఛందంగా సేవ చేయాలనుకునేవారు సంస్థ సభ్యులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రొయ్యల కుమార్, గంగాధర శ్రీనివాస్, షేక్ బుడే, తిమోతి, జాను, తెలంగాణ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హస్పిటల్స్ ను తనిఖీ చేసిన డియం అండ్ హెచ్ఓ డాక్టర్ రామారావు

*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెరువుమాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత చెరువుమాధారంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షిఫ్టింగ్ పనులను ఆయన పరిశీలించారు. యుద్ధ ప్రాతిపధికన పనులు పూర్తి చేసి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్ ను, ఫార్మసీని, టీకాల నిల్వలు ఉంచు గదిని ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కె.రాజేష్, డాక్టర్ కవిత, డాక్టర్ సన, డాక్టర్ నాగమణి, డాక్టర్ శ్రావణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కెప్టెన్ బంజర ఎన్నిక ఏకగ్రీవం సర్పంచ్ గా అచ్చమ్మ

కామేపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. పంచాయితీ సర్పంచ్ గా మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు అరెమ్ రవి సతీమణి అరెం అచ్చమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయ గా వారిలో శుక్రవారం ఇరువురు అభ్యర్థు లు తమ నామినేషన్లను ఉపసంహరిం చుకోవడంతో అచ్చమ్మ ఎన్నిక ఏకగ్రీవం అయింది. అదే విధంగా పంచాయతీ పరిధిలోని 8 వార్డులు కూడా ఏకగ్రీవం కావడం జరిగింది. వాటిలో కాంగ్రెస్ మూడు, బిఆర్ఎస్ ఐదు వార్డు స్థానాల ను ఏకగ్రీవంగా కైవసం చేసుకోవడం జరి



గింది. పంచాయతీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మోలిక సదుపాయాల కల్పన దృష్ట్యా గ్రామస్తులు, రాజకీయ పక్షాలు సమిష్టిగా ఏకగ్రీవ ఎన్నికకు కృషి చేశారు. సమిష్టి కృషి ఫలితంగా ఇక్కడ పంచాయ తీ ఎన్నికల ఏకగ్రీవంగా జరిగింది. కాగా ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన అరెం అచ్చమ్మను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంత రావు, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య అభినందించారు. పంచాయతీ అభివృద్ధికి, ప్రజలకు సుపరి పాలన అందించటానికి కృషి చేయాలని కోరారు. పంచాయతీ సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరెమ్ రవి, నల్లమోతు వెంక టనరసయ్య, నల్లమోతు రవి, యల్లమద్ది నరసింహారావు, పుచ్చకాయల అప్పారా వు, పుచ్చకాయల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం పంచాయతీ ఏకగ్రీవం.! సర్పంచిగా వడ్డె సులోచన...

కారేపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త

సింగరేణి మండలం కమలాపురం పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవమైంది. నామినేషన్ల గడువు ఆఖరిరోజైన శుక్రవారం సాయంత్రానికి అన్ని స్థానాలకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలైంది. ఏకగ్రీవాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. గ్రామంలో 8 వార్డులుండగా రెండు వార్డులు జనరల్, రెండు వార్డులు జనరల్ మహిళ, నాలుగు వార్డులు ఎస్టీలకు రిజర్వు అయ్యాయి. సర్పంచిగా వడ్డె సులోచన అలియాస్ రాథోడ్ సులోచన (కాంగ్రెస్), 1వ వార్డు సభ్యునిగా గుత్తా గంగయ్య (కాంగ్రెస్), 2వ వార్డు సభ్యునిగా దూదిపాళ్ళ భాస్కర్ రావు (టీడీపీ), 5వ వార్డు సభ్యురాలిగా అన్నాప్రగడ శాంత కుమారి (టీడీపీ), 6వ వార్డు సభ్యురాలిగా శాగంటి వాణిశ్రీ (కాంగ్రెస్), 7వ వార్డు సభ్యురాలిగా బండి జ్యోతి (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండో వార్డు సభ్యుడు దూదిపాళ్ళ భాస్కర్ రావును (తెలుగు దేశం పార్టీ) ఉప సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని గ్రామస్థులు నిర్ణయించుకున్నారు... నాడు రాజకీయ ఘర్షణలు.. నేడు ఐక్యతా రాగం... సింగరేణి మండలంలో కమలాపురం అంటేనే రాజకీయ ఘర్షణలకు కేంద్రం.. సీపీఐ.. కాంగ్రెస్ వర్గాల మధ్య 40 ఏళ్లకుపైగా.. టీడీపీ కాంగ్రెస్ వర్గాల మధ్య పాతికేళ్లకుపైగా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఘర్షణలను నివారించలేని పోలీసు శాఖ ఓ దశలో చిన్నకేసులో గ్రామానికి చెందిన 70 మందికిపైగా వరంగల్ సెంట్రల్ జైలుకు పంపింది. తర్వాత కాలంలో క్రమంగా ఘర్షణలు తగ్గుముఖం పట్టినా రాజకీయ వైరం కొనసాగింది. గత శాసనసభ ఎన్నికల సమయంలోనూ కొంత ఉద్రిక్తత నెలకొంది. గ్రామానికి చెందిన ముఖ్యమంత్రి పీఆర్వో దూదిపాళ్ళ విజయ్, ఎన్ఆర్ఐలు రేపాల సతీష్, వడ్డె సంపత్, శాగంటి లక్ష్మీనారాయణ తదితరులు గ్రామస్థులను ఐక్యం చేసి ఏకగ్రీవంగా చేసేందుకు ప్రయత్నించారు. ఇందుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ నాయకులు సహకరించారు. వడ్డె సులోచన గత ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుతో సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ దఫా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నేత వడ్డె సీతారామయ్య చిన్న కుమారుడైన రంగారావు సతీమణి ఆమె. సీతారామయ్య కుటుంబం తొలి నుంచి కాంగ్రెస్‌లోనే కొనసాగుతోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతూ మండలంలో ముఖ్య నాయకునిగా ఉన్న దూదిపాళ్ళ భాస్కర్ రావు ఉప సర్పంచిగా ఎన్నికయ్యారు. భాస్కర్ రావు ఆధ్వర్యంలో కమలాపురంలో ప్రతి ఏటా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా





నిర్వహిస్తుంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2016లో కమలాపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. భారీ ఎత్తున జరిగిన కార్యక్రమంలో నాడు టీడీపీ నేతలుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి, సీతక్క, సండ్ర వెంకటవీరయ్య, పోట్ల నాగేశ్వరరావు, హరిప్రియ, ప్రస్తుత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఒక్క ఎస్టీ కుటుంబం లేని గ్రామం... షెడ్యూల్ ఏరియాలోని కమలాపురం గ్రామంలో ఒక్క ఎస్టీ కుటుం బలేదు. ప్రస్తుతం సర్పంచిగా ఎన్నికైన సులోచన, అయిదో వార్డు సభ్యురాలు శాంత కుమారికి గ్రామానికి చెందిన జనరల్ కులాలకు చెందిన వ్యక్తులను వివాహం చేసుకున్నారు. రిజర్వేషన్లు వీరికి అనుకూలించాయి. రిజర్వేషన్లకు తగినట్లు అభ్యర్థులు లేకపోవడంతో 3, 4, 8వ వార్డులు వచ్చే అయిదేళ్లు ఖాళీగానే ఉండనున్నాయి.

## కాలేజీ విద్యార్థినిని డీకొట్టిన లారీ..

.కొణిజర్ల డిసెంబర్ 05 ప్రభాత వార్త :

గ్రేస్ కాలేజీ విద్యార్థినిని లారీ డీ కొట్టిన ఘటన శుక్రవారం తనికెళ్ళ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొణిజర్ల మండల పరిధిలో తనికెళ్ళ గ్రామానికి చెందిన లేడిబోయిన కవిత (వయసు 16)తండ్రి రమేష్ అనే



విద్యార్థినిని అదే గ్రామ పరిధిలో ఉన్న గ్రేస్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. రోజులాగే శుక్రవారం నాడు కళాశాలకు వెళ్లి సాయంత్రం 4:30 గంటల సమయంలో తిరిగి ఇంటికి రోడ్డువెంబడి నడుచుకుంటూ వస్తున్నక్రమంలో సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వైపుకు వస్తున్న టిఎస్ 39 టీబీ 5080 నెంబర్ గల లారీ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ విద్యార్థినిని వెనుక వైపునుండి బలంగా డీకొట్టడంతో ఆమె తలకు బలమైన దెబ్బ తగిలి ఆపస్మారక స్థితిలోకి వెళ్లడంతో స్థానికులు వెంటనే ప్రక్కనే ఉన్న గ్రేస్ హాస్పిటల్కి తరలించి వైద్య చికిత్స అందించి, మెరుగైన వైద్య చికిత్స కొరకు ఖమ్మం ప్రయివేట్ వైద్యాశాలకు తరలించినారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా విద్యార్థిని తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్న పేదింటి కుటుంబంలో యాక్సిడెంట్ ఘటన తీవ్ర విషాదాన్ని నింపడంతో వైద్యం చేయించుకునే స్తోమత కూడా లేని దయనీయ స్థితిలో ఉందని పలువురు తెలిపారు.

## కామేపల్లి మండలంలో 6 పంచాయతీలు ఏకగ్రీవం
## 18 పంచాయతీలకు ఈనెల 14న ఎన్నికలు
## బరిలో 52 మంది సర్పంచ్ అభ్యర్థులు

కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 6 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కెప్టెన్ బంజర పంచాయతీ సర్పంచ్ గా అరెం అచ్చమ్మ, జోగ్గూడెం సర్పంచ్ గా భూక్య సైదమ్మ, జగన్నాథ్ తండా సర్పంచ్ గా బానోతు ధీను, లాల్య తండా సర్పంచ్ గా మాలోత్ సౌజన్య, పాత లింగాల సర్పంచ్ గా కిన్నెర సుజా త, ఊటుకూరు సర్పంచ్ గా ఈసం హను మంతరావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. మిగిలిన 18 పంచాయతీలకు ఈనెల 14న ఎన్నికలు జరగనున్నాయి. ఆయా పంచాయతీలలో 52 మంది అ భ్యర్థులు బరిలో నిలవగా వారికి అధి కారులు శనివారం గుర్తులు కేటాయించా రు. బర్లగూడెం పంచాయతీలో 5, బాసిత్ నగర్ లో 2, గరిడేపల్లి లో 2, గోవింద్రాలలో 2, జాస్తిపల్లిలో 2, కామేపల్లి లో 3, కొమ్మినే పల్లిలో 6, కొత్త లింగాలలో 2, మద్దులపల్లి లో 3, ముచ్చర్లలో 2, నెమలిపురిలో 2, పింజరమడుగు లో 2, పొన్నెకల్లులో 2, రామకృష్ణాపురంలో 2, రుక్కితండాలో 3, సాతానిగూడెంలో 2, తాళ్ల గూడెంలో 2, టేకుల తండా లో 2 సర్పంచ్ అభ్యర్థు లు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసం హరణ పర్వం ముగియటం, అధికారులు అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించ డంతో ఆదివారం నుండి ప్రచారపర్వం ముమ్మరంగా మండలం లోని ఆయా పంచాయతీలలో కొనసాగనున్నది.





## నాడు భర్త... నేడు భార్య కెప్టెన్ బంజరసర్పంచ్ గా ఎన్నిక

కామేపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీలో నాడు భర్త సర్పంచ్ గా ఎన్నిక కాగా నేడు భార్య ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారు. కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన అరెం రవి 2014 ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నిక య్యారు. మండల కాంగ్రెస్ నాయకులు అరెం రవి సతీమణి అరెమ్ అచ్చ మ్మశుక్రవారం ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారు. నాడు భర్త... నేడు భా ర్య సర్పంచ్ గా ఎన్నిక కావడం విశేష. పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపడం, ప్రజలకు అవసరమైన మోలిక సదుపాయాలను కల్పించి ఆదుకోటమే తమ లక్ష్యమని సర్పంచ్ గా ఎన్నికైన అచ్చమ్మ ఈ సంద ర్భంగా స్పష్టం చేశారు. తమ ఎన్నికకు సహకరించిన గ్రామస్తులకు, రాజకీయ పక్షాల శ్రేణులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సహకారంతో పంచాయతీని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## నామినేషన్ స్వీకరణ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసీపీ వసుంధర యాదవ్



ఏన్కూరు, డిసెంబర్ 05, ప్రభాత వార్త

:మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ సర్పంచ్..వార్డు సభ్యుల ఎన్ని కల నామినేషన్ స్వీకరణ పోలింగ్ కేంద్రాలను కల్లూరు డివిజన్ ఏసీపీ వసుం ధర యాదవ్ ఐపీఎస్ సందర్శించారు. మండల పరిధిలోని రేపల్లెవాడ..తూత క్కలింగ న్నపేట..గార్ల ఒడ్డు పంచాయతీ కార్యాలయాలలో అధికారులు ఏ ర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆమె సందర్శించి..ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ ప్రక్రియను సమీక్షించిన ఆమె కేంద్రాలలో నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన అభ్యర్థులు..ప్రజల ఏర్పాట్ల గురిం చి అడిగి తెలుసుకున్నారు. అన్ని సౌకర్యాలు నామినేషన్ కేంద్రాలలో..సక్రమ ముగా ఉన్నాయని ప్రజలు ఆమెకు తెలిపారు. నామినేషన్ సందర్భంగా కేంద్రా లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పో లీస్ బందోబస్తును పర్యవేక్షించి..పోలీస్ అధికారులకు ఆమె సూచనలు చేశా రు. ఈ సందర్భంగా ఏసీపీ వసుంధర యాదవ్(ఐ.పీ.ఎస్ )మాట్లాడుతూ..ఏ దైనా ఇబ్బందులు ఉన్న వెంటనే ఏన్కూరు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇ వ్వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారబోయిన సంధ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఐదు కు చేరిన ఏకగ్రీవ పంచాయతీలు

కామేపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

కామేపల్లిలో పంచాయతీ ఎన్నిక లు ఏకగ్రీవ దిశగా పయనిస్తున్నాయి. మండలంలో మొత్తం 24 పంచాయతీలు ఉండగా వాటిలో ఇప్పటివరకు ఐదు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా యి. పాత లింగాల, ఊట్కూర్, లాల్య తండా, కెప్టెన్ బంజర, జోగ్గూడెం పంచా యతీ సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు స్థానాలు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావ డం జరిగింది. మరికొన్ని పంచాయతీలు కూడా ఏకగ్రీవ ఎన్నిక వైపు పయనిస్తున్నా యి. మండల చరిత్రలోనే ఏకగ్రీవ పంచా యతీల సంఖ్య ఎక్కువగా ఈ దఫా ఎన్ని కల్లో ఉండటం విశేషం. ఏకగ్రీవ పంచాయ తీలకు ప్రభుత్వం రూ.10 లక్షల ప్రోత్సా హం ప్రకటించటం, గ్రామస్తుల సహకారం, రాజకీయపక్షాల సమిష్టి తోడ్పాటు తో ఏకగ్రీ వంగా జరుగు తున్నాయి.

# సత్తుపల్లిలో సర్పంచ్ అభ్యర్థులకు 106,వార్డులకు 524,నామినేషన్లు....

సత్తుపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త

గ్రామ సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ల పర్వం ఈనెల 3 నుంచి ప్రారంభమైన ఘట్టం శుక్రవారంతో ముగిసింది. మండలంలో 21 గ్రామపంచాయతీలు ఉండగా సర్పంచులుగా 106 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 208 వార్డుల కు గాను 524, మంది సభ్యులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, మండల పరిషత్ అధికారిని జోష్నాదేవి పత్రిక లకు విడుదల చేశారు. పంచాయతీల వారీగా సర్పంచులు వార్డులకు దాఖలైన నామినేషన్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బేతుపల్లి పంచాయతీకి సర్పంచ్ కి నాలుగు నామినేషన్లు, వార్డులకు 24 మంది, బుగ్గపాడు సర్పంచ్ అభ్యర్థికి ఐదు నామినేషన్లు, వార్డుకి 40 నామినేషన్లు, చెరుకుపల్లి పంచాయతీకి సర్పంచ్కి 5, వార్డుకి 20, గంగారం సర్పంచి అభ్యర్థికి నాలుగు, వార్డుకి 25, గౌరిగూడెం సర్పంచ్ కి ఆరు వార్డులకు 23, కాకరపల్లి సర్పంచ్ అభ్యర్థికి 11 వార్డులకు 33 మంది, కిష్టాపురం సర్పంచి అభ్యర్థికి 9, వార్డులకు 29, కిష్టారం సర్పంచి అభ్యర్థికి 11, వార్డులకు 48, కొత్తూరు సర్పంచ్ అభ్యర్థికి మూడు వార్డులకు 19, నారాయణపురం సర్పంచ్ అభ్యర్థికి నాలుగు వార్డులకి 13, పాకల గూడెం సర్పంచ్ అభ్యర్థికి నాలుగు వార్డులకు 19, రామ గోవిందాపురం సర్పంచ్ అభ్యర్థికి రెండు వార్డులకు 15, రామానగరం సర్పంచ్ అభ్యర్థికి నాలుగు వార్డులు 23, రేగళ్లపాడు సర్పంచ్ కి రెండు వార్డులు కి 22,రేజర్ల సర్పంచి అభ్యర్థికి 7 వార్డులకు 30, రుద్రాక్ష పల్లి సర్పంచ్ అభ్యర్థికి 9 వార్డులకు 30, సదాశివుని పాలెం సర్పంచ్ అభ్యర్థికి మూడు వార్డులకు 27, సిద్ధారం సర్పంచ్ అభ్యర్థికి ఐదు వార్డులకు 25, తాళ్లమడ సర్పంచ్ అభ్యర్థికి నాలుగు వార్డులకు 16, తుంబూరు సర్పంచ్ అభ్యర్థికి రెండు వార్డులకు 22, యాతాల కుంట సర్పంచ్ అభ్యర్థికి ఐదు వార్డులకు 33 చొప్పున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఎంపిఓ జోష్నా దేవి తెలిపారు. శనివారం నామినేషన్ లో పరిశీలనలో యాతాలకుంట సర్పంచి అభ్యర్థికి దాఖలు చేసిన మెచ్చు శ్రీ లక్ష్మీ ్ర నామినేషన్ను, రామ గోవిందాపురం ఐదవ వార్డుకు నామినేషన్ వేసిన సంక గౌరీ లత నామినేషన్లను పరిశీలనలో తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు.



# సత్తుపల్లి లో ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

సత్తుపల్లి డిసెంబర్ 6 ప్రభాత వార్త

భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నియోజకవర్గం కేంద్రమైన సత్తుపల్లిలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హాజరై ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్లుఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని అన్నారు.రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి కృషి చేసిన మహనీయుడు భారత దేశ తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రి,బి ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే దంపతులు కొనియాడారు...ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్లనరసింహారావు, మానుకోట ప్రసాదు, ఎండి కమల పాషా, పింగళి శామ్యూల్, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.



# దివ్యాంగ చిన్నారులకు క్రీడాసామాగ్రి పంపిణీ

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం,ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో నడపబడుతున్న వికాసం పాఠశాల (చెవిటి, మూగ, రేచీకటి) బాల బాలికలకు చేతులు మరియు కనుసైగల ద్వారా చదువుతో పాటు వారికి నచ్చిన క్రీడలలో నిష్ణాతులుగా చేయడానికి క్రీడా వస్తువులు అందజేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. దివ్యాంగుల దినోత్సవం రోజున భద్రాచలం పట్టణంలోని వికాసం పాఠశాల మూగ, చెవిటి, రే చీకటి పిల్లలతో పీవో దంపతులు సరదాగా గడిపి 60 వేల రూపాయల విలువగల క్రీడా సామాగ్రి టేబుల్ టెన్నిస్ సెట్, చెస్,





క్యారం బోర్డ్, టెన్నికాయిట్ ఆట వస్తువులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో న్యూఢిల్లీ మోటా సంస్థ ద్వారా వికాసం స్కూల్ భద్రాచలంలో స్థాపించారని, ఆ సమయంలో కరోనా ఉండడం వలన 2022 ఏప్రిల్ మాసంలో పాఠశాల ప్రారంభమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏల ఆధ్వర్యంలో నడపబడుతున్న ఏ ఒక్క వికాసం పాఠశాలలో కూడా ఐటీడీఏ తరఫున ఆట వస్తువులు ఇవ్వడం జరగలేదని, ముఖ్యంగా టేబుల్ టెన్నిస్ క్రీడా సెట్టు 46 వేల వ్యయంతో కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందని, మొట్టమొదటిసారి భద్రాచలం వికాసం స్కూల్లోనే టేబుల్ టెన్నిస్ క్రీడను ప్రారంభించడం జరిగిందని అన్నారు. వికాసం పాఠశాల అభివృద్ధి చేసి అధిక సంఖ్యలో బాల బాలికలను చేర్చుకోవడానికి నిధుల కోసం మోటాసంస్థ న్యూఢిల్లీకి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలలో పనిచేసే సిబ్బందికి విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం కోసం ఐటిడిఏ ద్వారా నిధులు సమకూరుస్తున్నామని అన్నారు. ఈ పాఠశాలల్లో 60 మంది బాలబాలికలు విద్యనభ్యసిస్తున్నారని, ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు క్లాసులు నడుస్తున్నాయని అన్నారు.ఆడపిల్లలు38 మంది,మగ పిల్లలు22 మంది చెవిటి మరియు మూగ కలిపి 48 మంది, రేచీకటి 12 మంది పిల్లలు ఉన్నారని అన్నారు.ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ అరుణకుమారి, ప్రియాంక, కృష్ణవేణి, అరుణ టీచర్లు పనిచేస్తున్నారని అన్నారు.

# ప్రెస్‌క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా శివరామకృష్ణ

సారపాక,ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎడారి శివరామకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ .. క్లబ్ అభ్యున్నతికి అనునిత్యం దోహదపడాతనని, క్లబ్ సభ్యులను సంక్షేమానికి ఎడతెరిపి లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ నియమాలను, నిబంధనలను పాటించకపోవడం, అవిధేయత చూపడం, ప్రవర్తనలో మార్పు, నిర్లక్ష్యం, పనితీరు పట్ల శ్రద్ధ లేకపోవడం వంటి లక్షణాలతో ఉన్న వారిని తక్షణమే తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు శివరామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.






# మాదిగ జేపీసీ ఆధ్వర్యంలో డా.బీ.ఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం భద్రాచలం మాదిగ జేపీసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట దేవదానం మాట్లాడుతూ.... ఈ దేశంలో అణగారినవర్గాలందరికీ స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతత్వం కోసం పెద్ద యుద్ధమే చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని, ఈ దేశానికి దిశా దశ చేసిన గొప్ప దర్శనికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్,సెక్రటరీ శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు,మాదిగ జేపీసీ నాయకులు ముద్దా పిచ్చయ్య, గురజాల వెంకటేశ్వర్లు, తోకల దుర్గాప్రసాద్, విసంపల్లి ముత్యం, బొక్క పున్నయ్య గుండె సుహాసిని, వలదాసు వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో డా.బీ.ఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు పూలమాల ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, అందరికీ సమాన హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా నాయకురాలు బి.సరోజినీ, ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్,డి. కృష్ణమూరి ,కోశాధికారి నాళం సత్యనారాయణ, సహాయ కోశాధికారి ఉపాధ్యక్షులు ఎస్.రాజబాబు, నాయకులు దాసు, కొండ వెంకటేశ్వర్లు, బి.రాజు, ఐ.వి.సత్యనారాయణ, కొండలరావు,చింతా రాధాకృష్ణ,మల్యాల కిషన్, రావు తదితరులు చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

## వేర్వేరుగా నివాళులు అర్పించిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ నేతలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం నేలకొండపల్లి నందు ఘనంగా నిర్వహించారు. స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద కాంగ్రెస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ





చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు బొడ్డు బొందయ్య, నెల్లూరు భద్రయ్య, రాయపూడి నవీన్, మైసా శంకర్, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, గెల్లా జగన్ మోహన్ రావు, పసుపులేటి ఉపేందర్, గుండా బ్రహ్మం, అయితనబోయిన శ్రీనివాసరావు, రాయపూడి శ్రీనివాసరావు, కడియాల నరేష్, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, స్థానిక సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఎలిగేటి కల్పన, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పగిడికత్తుల ఈదయ్య, మాదాసు వెంకన్న, తోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద పలువురుబిఆర్ఎస్ నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శీలం వెంకటలక్షి ్మ, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎండి. వాజిద్, గడ్డం లక్ష ్మయ్య, వెంకటేష్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అభ్యర్థుల విజయకేతనం

**పోలింగ్కు ముందే విజయ ధూమ్ ధూబి మోగించిన దారేడు, వల్లెగూడెం**

**ఏకగ్రీవంతో ఎరుపెక్కిన గ్రామాలు, అంబరాన్నంటిన శ్రేణుల సంబురాలు**

**సిపిఐ జిల్లా పార్టీ, శాఖలకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కార్యదర్శి దండి సురేష్**

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త*

ఖమ్మం రూరల్ మండలం సిపిఐ పార్టీ తన సత్తాను పంచాయతీ ఎన్నికల సాక్షి గా నిలబెట్టుకుంది. అధికార పార్టీ సైతం దక్కని గౌరవాన్ని దక్కించుకుంది. పెట్టని కంచుకోటలైన దారేడు, వల్లెగూడెంలు పోలింగ్కు ముందే ఏకగ్రీవంగా కైవసం చేసుకొని, విజయధూమ్ ధూబిని మోగించింది. దారేడులో 8వార్డుల గాను సిపిఐ 2వార్డులు, బిఆర్ఎస్ 3వార్డులు, కాంగ్రెస్ 3వార్డులు తీసుకున్నాయి. అలాగే వల్లెగూడెం 10వార్డులకు గాను బిఆర్ఎస్ 2, కాంగ్రెస్ 1, సిపిఎం 1వార్డు తీసుకున్నాయి. ఈ నేపథ్యంలో దారేడు సిపిఐ సర్పంచ్ బత్తుల వెంకటేశ్వర్లు, వల్లెగూడెం సర్పంచ్గా గా చుండురు సృజన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్లకు సంబంధించి చర్చలు నడుస్తున్నాయి. అలాగే పడమటి తండా నాలుగు వార్డులు సిపిఐ కి ఏకగ్రీవం అయ్యాయి. దారేడు 5వ సారి సర్పంచ్గా వరుసగా గెలుస్తుండటం విశేషం, సిపిఐ జిల్లా పార్టీతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, పాలేరు సిపిఐ నాయకులు లింగ వెంకటనారాయణ, అగ్రస్థాయి నాయకత్వం చూపించిన చొరవ ఈ విజయానికి ఎర్రమాలలను అందించింది. సీపీఐ ఏకగ్రీవంగా సాధించిన ఘనత సాక్షి గా గ్రామాలు ఎరుపెక్కడంతో పాటు సంబరాలు అంబరాన్నంటాయి.

అభినందనలు తెలిపిన దండి సురేష్...

పల్లెగూడెందారేడులు ఏకగ్రీవ పంచాయతీలుగ ఎన్నుకోవడంలో సిపిఐ శాఖలు చూపిన చొరవపైసిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అభినందనలు తెలిపారు. సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంత్ రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ అభినందించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా ఎన్నికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు అందించారు. అలాగే పడమటితండాలో నాలుగు వార్డులను సిపిఐ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపుకు క్రీయాశీలకంగా వ్యవహరించిన సిపిఐ జిల్లా కార్యవర సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకులు లింగ వెంకటనారాయణ, సిపిఐ జిల్లా పార్టీకి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. అలాగే ఏకగ్రీవానికి సహకరించిన పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే జోష్తో సిపిఐ పోటీ చేస్తున్న గ్రామాలలో శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.





# తప్పు చేయాలని చూస్తే వేటు తప్పదు

**సమన్వయంతో ప్రతీ గ్రామ పంచాయతీని గెలుచుకోవాలి**

**మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నిబంధను ఉల్లంఘించి ఎవ్వరైనా తప్పు చేయాలని చూస్తే వేటు తప్పదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో పార్టీ నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉండాలని చెప్పారు. అలా కాదని కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అంతా కలిసి సమన్వయంతో పని చేసి ప్రతీ పంచాయతీని గెలిపించుకోవాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీని గెలిపించుకుని అభివృద్ధి చేసుకుంటే రానున్న కాలంలో మున్సిపాలిటీగా చేసుకుందామని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలతను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామూర్తి నాయక్, కోనాయిగూడెం కాంగ్రెస్ అభ్యర్థి తిగుళ్ల భవాని, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, పసుపులేటి ఉపేందర్, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల అంజిని, చెరుకూరి వీరభద్రం, జెర్రిపోతుల సత్యనారాయణ, కురాకుల నాగేశ్వరరావు, కడియాల నరేష్, వంగవీటి పవన్, మామిడి సుభద్ర, పాకనాటి కన్నారెడ్డి, మందడి నాగశ్రీను, తోట చలపతి, వుల్లోజి ప్రభుదాస్, సురేష్, మునగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






# లోక్యాతండ పంచాయతీ ఏకగ్రీవం..

## సర్పంచ్ గా హలావత్ వీరయ్య

*కూసుమంచి, డిసెంబర్ 6 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండలంలోని కోక్యతండా గ్రామపంచాయతీ ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి హలావత్ వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో సర్పంచ్ స్థానానికి మొత్తం 8మంది నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ, శనివారం వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు సమావేశమై వీరయ్యతో పాటు 6వార్డులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలో ఏలోటు లేకుండా పరిపాలన కొనసాగిస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ వీరయ్య పేర్కొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం

**విజయవంతంగా ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ**

*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామపంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఆచార్లగూడెం సర్పంచ్ గా కొలికపొంగు ఉప్పలమ్మ, కట్టుకాచారాం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీ.సైధులు, ఆజయ్ తండా సర్పంచ్ గా తేజావత్ శివాజీ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన నామినేషన్ ల ఉపసంహారణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కాంగ్రెస్ కు పలు చోట్ల వేసిన రెబల్స్ నామినేషన్ లు ఉపసంహారించుకున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీలో రెండు వార్డులకు సమయం మించి పోవటంతో ఉపసంహారణ చేసుకోలేకపోయారు. ఏకగ్రీవం కోసం రామచంద్రాపురం, కోరట్లగూడెం గ్రామాలలో చివర నిమిషం వరకు కొనసాగిన చర్చలు విఫలమైయ్యాయి. 29 గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నది. ప్రశాంతంగా ఉపసంహారణ కార్యక్రమం ముగియటంతో అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. ఏకగ్రీవమైన పంచాయతీలలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు.

# వెల్లువెత్తుతున్న ప్రజాధారణ

## -చందునాయక్ గెలుపు లాంఛనమేనంటూ ఆశాభావం

సారపాక,ప్రభాతవార్త :



సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా స్వతంత్య సర్పంచ్ చందునాయక్‌కు ప్రజాధారణ వెల్లువెత్తుంది. శనివారం రాజ్యాంగ రూపకర్త డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళి



అర్పించారు. అక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడుతూ .. నాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానే నేడు బడుగు, బలహీన ప్రజలు, ఆదివాసీలు స్వతంత్ర్యంగా జీవిస్తున్నారని అన్నారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వీధుల్లోకి పయనమవ్వగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గుండుగుత్తగా ఓట్లు చందునాయక్‌కే వేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ .. నా తండ్రి సర్పంచ్, గత రెండు పర్యాయాలు నేను సర్పంచ్‌గా సారపాకను తీర్చిదిద్దామని, పేద ప్రజలకు ఉచితంగా ఇంటి స్థలాలు ఎన్నో కాలనీలను సైతం ఏర్పాటు చేసి ఆ కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. అదేవిధంగా గత 8 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి కుంటు పడిందని, సర్పంచ్‌గా గెలిచిన వెంటనే ఆ పన్నులన్ని చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రజలు పలు వినతిపత్రాలను సమర్పించగా .. తప్పకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ అభ్యర్థులు, చందునాయక్ అనుచరులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



నల్గొండ జిల్లా, హాలియాలో జరిగిన 51వ అంతర్ జిల్లాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ లో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ స్థానం సాధించడం జరిగింది. విజయం సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ జితేష్ వీ .పాటిల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాతిముత్యం, జిల్లా కోశాధికారి కూరాకుల నరేష్ , సీనియర్ క్రీడాకారులు ప్రముఖులు పాల్గొన్నారు.

# జోగ్గూడెం పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం

కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవంగాజరిగింది. సర్పంచ్ గా కాంగ్రెస్ నాయకులు భూక్య లక్ష్మణ్ సతీమణి సైదమ్మ ఎన్నికయ్యారు. అదే విధంగా పంచాయతీ పరిధిలోని ఎనిమిది వార్డులు సైతం ఏకగ్రీవం కావ డం జరిగింది.జోగ్గూడెం పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం కావడంతో నూతన పంచాయతీ పాలకవర్గాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,మాజీ ఎంపీపీ ర్వల లక్ష్మణ్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,కాంగ్రె స్ నాయకులు జర్పల ఫుల్ సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు హట్కర్ శంకర్,గ్రామస్తు లు,రాజకీయ పక్షాల నాయకులు శనివా రం అభినందించారు.కాగా పంచాయతీ సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ సైదమ్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన గ్రామస్తులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మం కాంగ్రెస్‌కు దీపక్ చౌదరి ధైర్యం

## కార్యకర్తలే ఆస్తి.. గెలుపే లక్ష్యం

ఖమ్మం సిటీ బ్యూరో నవంబర్ 6 ( ప్రభాతవార్త):

ప్రభాతవార్తఖమ్మం నగరంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టాలు, సమస్యలు తనవేనని నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయ లక్ష్యంతో అన్ని డివిజన్లలో కార్యకర్తలను, సీనియర్ నాయకులను కలుసుకుంటూ ఉత్సాహాన్ని నింపుతున్నారు.ఈ ఈ సందర్భంగా శనివారం ఖమ్మంలోని 44వ డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకుడు, కట్టుబాటు గల పార్టీ సైనికుడు ఎండి ఫజల్ ఇంటికి దీపక్ చౌదరి సందర్శించారు. ఈ



సందర్భంగా డి. వెంకట్రావు నాయక్, ఎండి ఫజల్ కలిసి కాంగ్రెస్ కండువా కప్పి ఆయనకు స్వాగతం పలికారు.



కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. దీపక్ చౌదరి మాట్లాడుతూ!!'పోలింగ్ బూత్ ఏజెంట్లు, డివిజన్ కార్యకర్తలు గెలుపు వెనుక అసలైన బలమైన శక్తి. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్నివిధాలుగా అండగా ఉంటాను. నేను అందుబాటులో లేకున్నా నా సహాయ సహకారాలు నిరంతరం మీకు ఉంటాయి" అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఐఎన్టీయూసీ కార్మిక నాయకుడు మోహన్ నాయుడు, పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే జరిగే దీపక్ చౌదరి ప్రమాణస్వీకార కార్యక్రమానికి నగరంలోని అన్ని డివిజన్ల నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. అదే కార్యక్రమంలో మైనారిటీ సీనియర్ నాయకులు ఎండి ఫజల్, వెంకట్రావు నాయక్ మాట్లాడుతూ!!ఖమ్మం నగరంలో ఇప్పటివరకు ఏ కాంగ్రెస్ నేత నిర్వహించని విధంగా.. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే అత్యంత ఘన ప్రమాణస్వీకారం చేస్తాం! వచ్చే 20 ఏళ్లకు గుర్తుండేలా ఆ విజయోత్స వాన్ని రూపొందిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బూత్ ఏజెంట్లు ఉడుతా ప్రియాంక, న్యాయవాది దుర్గ, ఎస్టీ సెల్ నాయకులు బాలాజీ నాయక్, మైనారిటీ నాయకులు సయ్యద్ ఫరీద్, మాజీ కౌన్సిలర్ ఎండి మజీద్, షాది ఖానా సభ్యులు ఎస్కె జహీర్, సిపిఐ నాయకుడు డి శేఖర్, సీనియర్ నాయకులు ఆర్. పీటర్ వెంకన్నతో పాటు మహిళ నాయకులు, భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ మండలంలో గంజాయి కలకలం

## గంజాయితో టాస్క్ ఫోర్స్ పోలీసులకు చిక్కిన మైనర్లు

## ఉలిక్కిపడ్డ మండల కేంద్రం

చంద్రుగొండ ప్రభాతవార్త

ఈ మధ్యకాలంలోజిల్లాలో ఎక్కడ గంజాయి ముఠ దొరికిన దాని ఎల్లలు చంద్రుగొండలోనే ఉన్నట్లు పోలీసుల విచారణలో బయటపడుతున్నాయి అందుకు ఉదాహరణ గత రెండు నెలల క్రితమే చంద్రుగొండ మండలం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ఓ యువకుడు బయ్యారంలో పోలీసులకు పట్టుబడి జైల్ పాల్ అయిన విషయం తెలిసిందే అతగాడు అంతకుముందు మరో నాలుగు ఐదు నెలల క్రితం చంద్రుగొండ పోలీసుల కు గంజాయితో దొరకడంతో కొందరు నాయకుల వత్తిళ్లతో సంబంధిత అధికారులు కేసు నమోదు చేసి మమ అనిపించడంతోనే అతడే మళ్లీ బయ్యారం పోలీసులకు చిక్కినాడు అంటూ మండలంలో ఆరోపణలు అప్పట్లో గుప్పుబన్నాయి ప్రస్తుతానికి అతడు జైల్లోనే గడుపుతుండగా శుక్రవారం అదే గంజాయిని ఇద్దరు మైనర్లు కొనుగోలు చేసి జాతీయ రహదారి ప్రక్కన స్థానిక పోలీస్ స్టేషన్ కు కూత వేటి దూరంలో గంగ్రాయి కుంట చెరువు కట్ట వద్ద గంజాయి సేవిస్తుండగా అటుగా వెళ్తున్న టాస్క్ ఫోర్స్ పోలీస్ కంటపడడంతో అనుమానం వచ్చి వారిని సోదా చేయగా తాగేందుకు తెచ్చుకున్న గంజాయి తో పాటు ఇద్దరు మైనర్లను స్థానిక పోలీసులకు అప్పజెప్పడంతో పాటు టాస్కోర్స్ విభాగంలో ఉన్నత అధికారులకు సమాచారం అందించాడు మైనర్లే గంజాయి తాగుతున్నట్లు మండలంలో తెలియడంతో మండల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు మరో ప్రక్క గ్రామపంచాయతీ ఎన్నికల వేల గంజాయి మండలంలోని కాక మండల కేంద్రంలో ఏదేచిగా విక్రయాలతో పాటు గంజాయి యువత సేవిస్తూ దొరకడంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు మరో వారంలో గ్రామపంచాయతీ ఎన్నికల లో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది దానికి తోడు గంజాయి కూడా అందుబాటులో దొరకడం చూస్తే ఎన్నికల రోజున గంజాయి సేవించి



యువత ఘర్షణల్లకు దిగితే ఎంతటి దారుణానికిదారి తీస్తుందో అంటూ మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇకపోతే మండల ప్రజలు కనీసం ఎన్నికలవేళ గంజాయి విక్రయిస్తున్న వారిని సేవించే యువతను అరికట్టాలని [illegible] తో వేడుకుంటున్నారు గంజాయి సేవిస్తున్న మైనర్ల ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులను వివరణ కోరగా విధి నిర్వహణలో నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో గంగ్రాయి కుంట చెరువు పై అనుమానాస్పదంగా ఇద్దరు మైనర్లను గుర్తించగా వారిని సోదా చేయగా వారు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించి గంజాయితో పాటు వారిని స్థానిక పోలీసులకు అప్పజెప్పినట్లు తెలిపారు ఇదే విషయం పై ఎస్సై వివరణ కోరగా గంజాయి సేవిస్తున్న వారిని తప్ప చెప్పిన మాట వాస్తమే అన్నారు కేసు నమోదు చేసి వారిని విచారణ చేస్తే దీనిలో ఎంతమంది ఉన్నారో అందరినీ పట్టుకొని కటకటాల పాలు చేస్తామని అన్నారు

# మండలంలో ఎమ్మెల్యే పర్యటన

వైరా రూరల్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త )

వైరా మండలం లో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ . పాల్గొంటారని క్యాంప్ ఆఫీస్ వర్గాలుతెలిపాయి. తాటిపూడి, కోస్టాలఉదయం: 08:00గంటలకురెబ్బవరం ఉదయం:09:00గంటలకుగొల్లపూడి ఉదయం:10:0గంటలకువల్లాపురం ఉదయం:11:00గంటలకుపాలడుగుమధ్యాహ్నం 12:00 గంటలకు మధ్యాహ్నం 01:00 గంటలకు దాచపురంమధ్యాహ్నం 02:00గంటలకు గరికపాడు మధ్యాహ్నం 03:00గంటలకు లింగన్నపాలెం సాయంత్రం 04:00 గంటలకువిప్పలమడక సాయంత్రం 05:00 గంటలకు రేబిసిరిపురంసాయంత్రం 06 00 గంటలకు స్టేజి పినపాకసాయంత్రం 07:00 గంటలకు గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల విజయాన్ని కాంక్షిస్తూ శాసనస భ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ పర్యటించి ప్రచారంలో పాల్గొంటారు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్దయెత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.